# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ | సంపుటి 02, | సంచిక 218, | పేజీలు -06 | శుక్రవారం - 18 - జూలై - 2025 | వెల రూ.2/-




ఇద్దరు కీలక నేతలపై

## వేటు వేసిన జగన్

హిందూపురం నియోజకవర్గంలో నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిలపై వేటు

వైసీపీలో తొలి నుంచి కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు




ఇరాక్: ఇరాక్ అల్-కుత్ నగరంలోని ఒక హైపర్‌మార్కెట్‌లో గత రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 50 మంది మరణించినట్టు వాసిత్ ప్రావిన్స్ గవర్నర్ మొహమ్మద్ అల్-మియాహిని ఉటంకిస్తూ మిగతా..2లో



## అందరూ వద్దంటున్న ఆ లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో!: షర్మిల

బనకచర్ల ప్రాజెక్టు విషయంలో షర్మిల విమర్శలు

బనకచర్ల ప్రాజెక్టు ఓ గుదిబండ అని వ్యాఖ్యలు



## రాయలసీమకు నీరు ఇచ్చానన్న
# సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేను

హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు

జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల

"రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు

నందికొట్కూరు: రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. "రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు మిగతా..2లో



బోయ నరసింహులు కుటుంబానికి

## అండగా ఉంటానని మంత్రి లోకేశ్ హామీ

ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన బోయ నరసింహులు కుటుంబం

ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురి హత్య



కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేశ్

అమరావతి: రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు.




## వరుసగా 8వ సారి క్లీన్ సిటీగా నిలిచిన ఇండోర్.. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు అందజేత

ఢిల్లీలో విజేతలకు అవార్డులను అందజేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

రెండో స్వచ్ఛమైన నగరంగా సూరత్, మూడో స్థానంలో ముంబయి మహా నగరం

స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఏపీలోని ఐదు నగరాలకు చోటు



## తిరుమలలో ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమిపూజ

తిరుమలలో భారీ గ్యాస్ స్టోరేజి కేంద్రం

ఐఓసీఎల్-టీటీడీ సంయుక్త నిర్మాణం

**8.13 కోట్ల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు**

## బీఆర్ఎస్ నేతలు నా దారికి రావాల్సిందే..

బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు

తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదన్న కవిత

గోదావరి జలాలను ఏపీకి రేవంత్, ఉత్తమ్ అప్పజెప్పి వచ్చారని మండిపాటు

బనకచర్లను తక్షణమే ఆపకపోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిక



హైదరాబాద్: తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రితో తెలంగాణ, మిగతా..2లో



## ఫోన్ ట్యాపింగ్... బండి సంజయ్‌కి సిట్ నుంచి పిలుపు

ఈ నెల 24న వాంగ్మూలం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన అధికారులు

లేక్ వ్యూ అతిథి గృహంలో స్టేట్‌మెంట్ ఇవ్వాలని పేర్కొన్న సిట్

ఫోన్ ట్యాపింగ్ కేసులో నేతల వాంగ్మూలం తీసుకుంటున్న సిట్

# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోంది

## కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు

కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే

ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేశాక కిషన్‌రెడ్డి మాట్లాడాలి

కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలి

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తాం

రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చితీరుతాం



దిల్లీ: కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో రేవంత్ మాట్లాడారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు మిగతా..2లో

హైకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి

## రేవంత్ రెడ్డికి ఊరట

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు



సొసైటీ స్థలాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేశారని కేసు

కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ రెడ్డి పిటిషన్



## 150 దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు: ట్రంప్

ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై విరుచుకుపడుతున్న ట్రంప్

తాజాగా మరోసారి సంచలన నిర్ణయం

150కిపైగా దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు విధించనున్నట్లు వెల్లడి




## ముదురుతున్న వివాదం...

టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ఉన్న కవిత

ఆ సంఘం ఇన్చార్జిగా కొప్పుల ఈశ్వర్ ను నియమించిన కేటీఆర్

పార్టీలో కవిత ప్రాధాన్యతను తగ్గిస్తున్నారంటూ కొత్త చర్చ

# ఫోన్ ట్యాపింగ్... బండి సంజయ్‌కి సిట్ నుంచి పిలుపు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి పిలుపు వచ్చింది. ఈ నెల 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలని సమాచారం అందించింది. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి రావాలని సూచించింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది.

## 150 దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు: ట్రంప్

ఢిల్లీ: ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 150కిపైగా దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయా దేశాలకు సుంకాల రేట్లు తెలియజేస్తూ లేఖలు పంపనున్నట్లు వెల్లడించారు. 150కిపైగా దేశాలకు నోటీసులు పంపించనున్నామని, అందులోనే సుంకం రేటు పేర్కొంటామని చెప్పారు. ఈ దేశాలన్నింటికీ ఒకే విధంగా సుంకాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. అవన్నీ పెద్ద దేశాలు కాదని, తమతో అంతగా వ్యాపారం చేయవని పేర్కొన్నారు. ఈ సుంకాలు 10 లేదా 15 శాతం ఉంటే అవకాశం ఉందని చెప్పారు. "మేము 150 కి పైగా దేశాలకు చెల్లింపు నోటీసు పంపబోతున్నాము. చెల్లింపు నోటీసు సుంకం రేటు ఏమిటో తెలియజేస్తుంది. ఆ లేఖలను అందుకునే వాణిజ్య భాగస్వాములు. పెద్ద దేశాలు కావు. వారు అంత వ్యాపారం చేయరు" అని ట్రంప్ బుధవారం వైట్ హౌస్‌లో విలేకరులతో అన్నారు. రియల్ అమెరికాస్ వాయిస్ బ్రాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ రేటు బహుశా 10 లేదా 15 శాతం ఉంటుందని, తాము ఇంకా నిర్ణయించలేదని అన్నారు.

# ముదురుతున్న వివాదం... కవితకు షాక్ ఇచ్చిన కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన సోదరి, ఎమ్మెల్సీ కవిత మధ్య గ్యాప్ అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా కవితకు కేటీఆర్ భారీ షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షురాలిగా కవిత ఉన్న సంగతి తెలిసిందే. ఆ సంఘం ఇన్చార్జిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కేటీఆర్ నియమించారు. ఈ నియమకం రాజకీయావర్గాల్లో చర్చకు తెర లేపింది. బీఆర్ఎస్ లో, ఆ పార్టీ అనుబంధ సంఘాల్లో కవిత ప్రాధాన్యతను తగ్గిస్తున్నారనే చర్చ జరుగుతోంది. తన తండ్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కవిత రాసిన లేఖ లీక్ అయిన సంగతి తెలిసిందే. ఆ లేఖలో పరోక్షంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను కవిత విమర్శిస్తూ వ్యాఖ్యలు చేశారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య గ్యాప్ పెరుగుతూ వస్తోంది. మరోవైపు జాగృతి సంస్థను పటిష్టం చేసే పనిలో కవిత ఉన్నారు.

## హైకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట

హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. సొసైటీ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారంటూ రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్యపై 2016లో అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గత నెల 20న వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు, ఈరోజు ఉత్తర్వులు వెలువరించింది. ఘటన జరిగిన సమయంలో రేవంత్ రెడ్డి అక్కడ లేరని తేలినట్లు తెలిపింది. ఫిర్యాదుదారు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది.

# ఇద్దరు కీలక నేతలపై వేటు వేసిన జగన్

అమరావతి: వైసీపీ అధినేత జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురంలో ఇద్దరు కీలక నేతలపై వేటు వేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ ఇద్దరు నేతలు హిందూపురం వైసీపీలో తొలి నుంచి కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ ఆవిర్భావ సమయంలో హిందూపురం నియోజకవర్గం తొలి వైసీపీ ఇన్చార్జిగా వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బాలకృష్ణపై నవీన్ నిశ్చల్ పోటీ చేశారు. 2024లో బాలయ్యపై దీపిక పోటీ చేసి ఓడిపోయారు. దీపికకు వేణుగోపాల్ రెడ్డి, నవీన్ నిశ్చల్ మద్దతుగా నిలిచారు. తాజాగా ఓ కార్యక్రమంలో నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ... 2029 ఎన్నికల్లో వైసీపీ టికెట్ తనకే వస్తుందని బహిరంగంగా ప్రకటన చేశారు. ఈ క్రమంలో వైసీపీ ఇన్చార్జిగా ఉన్న దీపిక వీరిద్దరిపై పార్టీ హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. దీంతో, ఇద్దరు కీలక నేతలపై సస్పెన్షన్ వేటు పడింది.

## వరుసగా 8వ సారి క్లీన్ సిటీగా నిలిచిన ఇండోర్..

# స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు అందజేత

ఢిల్లీ: దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ సిటీ మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులలో ఇండోర్ వరుసగా ఎనిమిదో ఏడాది భారతదేశంలోని అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవార్డు అందుకుంది. ఇక, రెండో స్వచ్ఛమైన నగరంగా సూరత్, మూడో స్థానంలో ముంబయి మహా నగరం నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 అవార్డుల విజేతలను మంగళవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవాళ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు అవార్డులను అందజేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన వేడుకల్లో 'స్వచ్ఛ' జాబితాలో నిలిచిన నగరాలకు అవార్డులను ప్రదానం చేశారు. కేంద్రం ప్రకటించిన ఈ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఏపీలోని ఐదు నగరాలకు చోటు దక్కింది. విశాఖపట్నం జాతీయస్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డు దక్కించుకుంది. రాజమండ్రికి రాష్ట్రస్థాయిలో మినిస్టీరియల్ అవార్డు లభించింది. స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, తిరుపతి, గుంటూరు ఎంపికయ్యాయి.


# తిరుమలలో ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమిపూజ



తిరుపతి: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠంగా పేరుగాంచిన తిరుమలలో ఐఓసీఎల్ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్) గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమి పూజ జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "టీటీడీ భవిష్యత్ అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్ర నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించాం. గత రెండు దశాబ్దాలుగా ఐఓసీఎల్ సంస్థ ఎల్పీజీని టీటీడీకి నిరంతరాయంగా సరఫరా చేస్తోంది. ఇకపై 30 సంవత్సరాల పాటు ఎల్పీజీ సరఫరాకు టీటీడీ-ఐఓసీఎల్ మధ్య ఒప్పందం కుదిరింది. రూ.8.13 కోట్ల వ్యయంతో 1.86 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్ నిర్మాణాన్ని టీటీడీ-ఐఓసీఎల్ సంయుక్తంగా ఆరు నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించాయి. ఈ గ్యాస్‌ను లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి వినియోగిస్తాం. ఐఓసీఎల్ ఇప్పటికే తిరుమల డంపింగ్ యార్డు వద్ద రూ.12.05 కోట్ల వ్యయంతో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణం చేపట్టింది. ప్రతి రోజు వచ్చే 55 టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఓసీఎల్ ప్లాంటుకు తరలించి రోజుకు 1000 కేజీల బయో గ్యాస్‌ను ఉత్పత్తి చేయనున్నారు. కాగా, నూతనంగా నిర్మితమవుతున్న ప్లాంట్‌లో 45 మెట్రిక్ టన్నుల మౌంటెడ్ స్టోరేజ్ వెసల్స్, 1500 కిలోల వేపరైజర్, అగ్నిమాపక యంత్రాంగం, స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్ సెట్, రిమోట్ ఆపరేటింగ్ వాల్వులు, గ్యాస్ లీకేజ్ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సీసీటీవీ, జీఎంఎస్, టీఎఫ్ఎంఎస్, ఐఎల్ఎస్‌డీ వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ శ్రీ సత్య నారాయణ, ఈఈ శ్రీ సుబ్రహ్మణ్యం, డీఈ శ్రీ చంద్రశేఖర్, ఇతర టీటీడీ, ఐఓసీఎల్ అధికారులు పాల్గొన్నారు" అని బీఆర్ నాయుడు వివరించారు.

## ఇరాక్ షాపింగ్‌మాల్‌లో ఘోర అగ్ని ప్రమాదం..

# 50 మంది సజీవ దహనం..




ఇరాక్: ఇరాక్ అల్-కుత్ నగరంలోని ఒక హైపర్‌మార్కెట్‌లో గత రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 50 మంది మరణించినట్టు వాసిత్ ప్రావిన్స్ గవర్నర్ మొహమ్మద్ అల్-మియాహిని ఉటంకిస్తూ పలు వార్తా సంస్థలు నివేదించాయి. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్న వీడియోల్లో భవనంలోని ఓ పెద్ద భాగం మంటల్లో చిక్కుకుంది. ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. అయితే, ఈ వీడియోను ధ్రువీకరించాల్సి ఉంది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రాథమిక దర్యాప్తు ఫలితాలు రెండు రోజుల్లో వస్తాయని ఇరాన్ ప్రభుత్వ సంస్థ ఐఎన్ఏ తెలిపింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ఎక్కువమంది పిల్లలు ఉన్నట్టు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# బీఆర్ఎస్ నేతలు నా దారికి రావాల్సిందే..



కేంద్ర జలశక్తి మంత్రితో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రుల సమావేశంలో పండుగ వాతావరణం కనిపించిందని విమర్శించారు. ఈ సమావేశంలో తొలి చర్చ బనకచర్ల అంశంపైనే జరిగిందని... గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏపీకి అప్పజెప్పి వచ్చారని మండిపడ్డారు. టెలిమెట్రీలను ఏర్పాటు చేసే అంశంలో విషయం లేదని... కానీ రేవంత్ రెడ్డి దాన్ని తమ విజయంగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. బనకచర్ల వల్ల ఏపీకి కూడా ఉపయోగం లేదని... కేవలం కాంట్రాక్టర్ల కోసమే కుట్రపూరితంగా ఆ ప్రాజెక్టును చేపడుతున్నారని ఆరోపించారు. బనకచర్లను తక్షణమే ఆపకపోతే తెలంగాణ జాగృతి న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## బోయ నరసింహులు కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి లోకేశ్ హామీ



అమరావతి: రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. 2011లో ప్రత్యర్థులు దారికాచి ద్విచక్రవాహనంపై వెళుతున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

మృత్యుంజయ చిన్నారిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేశ్

ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నెలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## అందరూ వద్దంటున్న ఆ లింక్ ప్రాజెక్టుపై

# చంద్రబాబుకు అంత ప్రేమెందుకో!: షర్మిల




అమరావతి: బనకచర్ల ప్రాజెక్టు అంశంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అందరూ వద్దంటున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో ప్రజలకు అర్థం కావట్లేదంటూ సోషల్ మీడియాలో స్పందించారు. ఆ ప్రతిపాదన పనికిరాదని రాయలసీమ ప్రొఫెసర్లు చెబుతున్నారు... రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు తప్ప ప్రయోజనం లేదని ఇంజినీర్లు మొత్తుకుంటున్నారు... కాంట్రాక్టర్ కు తప్ప ఏపీకి ఏమాత్రం ఉపయోగపడని గుదిబండ ప్రాజెక్టు కోసం రాష్ట్రాన్ని, పాలనను గాలికి వదిలేసిన చంద్రబాబు, ఢిల్లీ చుట్టూ అంత ఆత్రంగా ఎందుకు తిరుగుతున్నట్టు అని షర్మిల ప్రశ్నించారు. "బనకచర్ల లింక్ ప్రతిపాదన పోలవరం అసలు ప్రాజెక్టుకే ఎసరుపెడుతుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ చెబుతున్నా చంద్రబాబు గారికి ఎందుకు అర్థం కావడం లేదు? మీ సొంత ప్రయోజనాల కోసం ఏకంగా పోలవరాన్నే ముంచేద్దామని ప్లాన్ చేస్తున్నారా? అందుకే ఎత్తు తగ్గించారా? ఏ నీళ్ల కోసం బనకచర్ల లింక్ ప్రతిపాదన చేశారని గోదావరి అథారిటీ అడిగిన దానికి మీ సమాధానం ఎక్కడ? రాయలసీమకు హక్కుగా రావాల్సిన కృష్ణా, తుంగభద్ర నీళ్ల గురించి ఆలోచన చేయకుండా, ముక్కు ఎక్కడంటే తలచుట్టూ తిప్పినట్లుగా గోదావరి నుంచి తెస్తామనడం ఎవరిని మోసం చేయడానికి? 2014 నాటికి మహానేత వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులు దాదాపు 39కి పైనే. ఈ 10 ఏళ్లలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు తట్టెడు మట్టి కూడా తియ్యలేదనేది కళ్ళకు కట్టిన వాస్తవం. పెండింగ్ ప్రాజెక్టులకు సుమారు రూ.40 వేల కోట్లు వెచ్చిస్తే 50 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు, కోటి మంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిసినా... ఇప్పటి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరం. పోలవరంతో సహా జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి చేస్తే బనకచర్ల అవసరం లేదని తెలిసి చంద్రబాబు గారు అనుమతుల కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారంటే ఇది అవినీతికి వ్యూహం కాకపోతే మరేమిటి? ఇక బీజేపీ దత్తపుత్రుడు జగన్ మోహన్ రెడ్డి గారు పోలవరం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుంది. వైఎస్సార్ కొడుకై ఉండి 5 ఏళ్లలో పోలవరంలో తట్టెడు మట్టి తీశారా? మహానేత ఆశయ సాధకుడే అయితే పోలవరంపై ఎందుకు నిర్లక్ష్యం చేశారు? 2022లో పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 మీటర్ల కుదించిన పాపం ఆనాటి మీ ప్రభుత్వంది కాదా? అంచనా వ్యయం రూ.55 వేల కోట్ల నుంచి రూ.37 వేల కోట్లకు తగ్గిస్తుంటే వేడుక చూసింది మీరు కాదా? ప్రాజెక్ట్ ఎత్తు కుదింపు పాపం ముమ్మాటికి జగన్ గారిదే. బీజేపీకి అమ్ముడుపోయి మోదీ కోసం పోలవరం ప్రయోజనాలను తాకట్టు పెట్టి... ఇప్పుడు ఎత్తు పెంచాలని మాట్లాడుతున్న మాటలు బీద ఏడుపులు తప్ప మరోటి కాదు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చివరి రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకోవడం రాష్ట్ర హక్కు.. ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు లేవు. కానీ పెండింగ్ ప్రాజెక్టులకు పక్కన పెట్టి, మీ స్వార్థ ప్రయోజనాల కోసం అర్థం పర్థం లేని ప్రాజెక్టులు కడతాం అంటే చూస్తూ ఊరుకొనేది లేదు. వెంటనే బనకచర్ల ప్రయత్నాలు ఆపండి. ముందు పోలవరం సంగతి తేల్చండి. పాత డీపీఆర్ ప్రకారమే పోలవరాన్ని 45.7 మీటర్ల ఎత్తులో నిర్మాణం జరిగేలా చూడండి. పెండింగ్ లో ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పూర్తి చేయండి" అంటూ షర్మిల స్పష్టం చేశారు.

# కేసీఆర్ కుటుంబం కడుపునిండావిషం పెట్టుకుని మాట్లాడుతోంది

మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చితీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు.

కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు

"నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధానించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్‌టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటున్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల




రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదు.

కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే

హైకోర్టు పర్యవేక్షణలో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరుగుతోంది. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. ప్రభాకర్‌రావును రప్పించడంలో కేంద్రం ఏడాదిన్నర ఆలస్యం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావు.

ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేశాక కిషన్‌రెడ్డి మాట్లాడాలి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# రాయలసీమకు నీరు ఇచ్చానన్నసంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేను



రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం. తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుంది. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది. శ్రీశైలం నుంచి ఎస్ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు- నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుంది. రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమలో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టుకుంటున్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం. దివ్యాంగుల పింఛను ఒకేసారి రూ.6 వేలకు పెంచిన ఘనత మాదే. పేదవాడికి అన్నం పెట్టే క్యాంటీన్లు మూసేశారు. మేం వచ్చాక మళ్లీ 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. 21 దేవాలయాల్లో అన్నప్రసాదం ప్రారంభించాం" అని చంద్రబాబు అన్నారు.

## సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ.. విషయం ఇదే

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన (రెన్యూవబుల్ ఎనర్జీ) కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు , ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్ , నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (%చీూజ×ూ%).. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (%దీజుూూ%) వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు కేంద్రమంత్రి.

కీలకమైన ప్రతిపాదనలు:

తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం. గ్రిడ్ స్టెబిలిటీ, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం. క్రిటికల్ బ్యాలెన్సింగ్ కెపాసిటీని అందించేందుకు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాల అధ్యయనం, అమలు. ప్రాజెక్టు అమలును వేగవంతం చేయడానికి, స్థానిక ఆర్థిక ప్రయోజనాలను పెంచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలతో లేదా బొగ్గు కంపెనీలు స్వతంత్ర ప్రాతిపదికన జాయింట్ వెంచర్ మోడల్స్ ఏర్పాటు చేయడం. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటుగా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## ప్రియాంక గాంధీ భర్తపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

ఢిల్లీ: షికోపూర్ భూముల వ్యవహారానికి సంబంధించిన కేసులో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయనను పలుమార్లు ఈడీ విచారణకు పిలిచి ప్రశ్నించింది. ఈడీ తెలిపిన వివరాల ప్రకారం, వాద్రాకు చెందిన కంపెనీ 2008లో గురుగ్రామ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ. 7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ డీఎల్ఎఫ్‌కు రూ. 58 కోట్లకు విక్రయించింది. ఈ డీల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈడీ విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి 2018లో రాబర్ట్ వాద్రాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వాద్రాతో పాటు నాటి హర్యానా ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, రియాల్టీ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ఇందులో ప్రస్తావించారు. ఇందులో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి

# కేసీఆర్ కుటుంబంపై కోర్టులకు వెళతాం: తీన్మార్ మల్లన్న

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం పోవడం వల్లే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటపడిందని... లేకపోతే ఆ అరాచకం ఇప్పటికీ కొనసాగేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. కేసీఆర్ తో పాటు ఈ దారుణానికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ శిక్షించాలని డిమాండ్ చేశారు. సిట్ పిలుపుతో తీన్మార్ మల్లన్న ఈరోజు విచారణకు హాజరయ్యారు. విచారణ సందర్భంగా మల్లన్న స్టేట్మెంట్ ను సిట్ అధికారులు నమోదు చేసుకున్నారు. విచారణ అనంతరం మీడియాతో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం తనతో పాటు పలువురి ఫోన్లను ట్యాప్ చేసిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి తన వద్ద ఉన్న ఆధారాలను అధికారులకు అందించానని... తన వద్ద మరికొంత సమాచారం ఉందని, అది త్వరలోనే అధికారులకు పంపిస్తానని చెప్పారు. అవసరమైతే మరోసారి పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు. వ్యక్తిగత హక్కులను హరించిన కేసీఆర్ కుటుంబంపై, అప్పటి అధికారులపై చర్యల కోసం కోర్టులను ఆశ్రయిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని... ఈ ప్రభుత్వంలో అలాంటి దుర్మార్గాలు జరగవనే సంకేతాలను ప్రజలకు ముఖ్యమంత్రి ఇవ్వాలన్నారు. ఈ కేసులో సిట్ ఏ మేరకు న్యాయం చేయగలదో చూస్తామన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎల్లారపు ఉపేందర్



కొనిజర్ల ,జులై 17, రిపోర్టర్-నవీన్ (శుభోదయం న్యూస్): జిల్లాలో నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ విద్యార్థి యువజన సమైక్య సంఘం వైరా నియోజకవర్గం ఇంచార్జ్ ఎల్లారపు ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫ్లీజ్ రియంబర్స్మెంట్ తదితర ప్రధాన సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు వ్యవస్థాపక అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 20వ తారీకున సంక్షేమ వసతి గృహాల సందర్శన కార్యక్రమం ఉంటుందని ప్రస్తుతం నెలకొన్న ప్రధాన సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని అదేవిధంగా గురుకుల పాఠశాల, కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని మిస్ కాస్మెటిక్ చార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు భవిష్యత్తులో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైతే విద్యార్థి పోరాటాలకు మా సంఘం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొడ్డు ప్రణయ్ సురేష్ రమేష్ చిన్ని కుమార్ తదితరులు పాల్గొన్నారు

### చిప్పకుర్తి శ్రీనివాస్ కుంచె నుండి

## జాలు వారిన అద్భుతమైన చిత్రాలు...



శుభోదయం న్యూస్, మంచిర్యాల జిల్లా ప్రతినిధి శ్రీనివాస్: జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్ కుంచె నుండి అద్భుతమైన చిత్రాలు వేసి ఆకట్టుకుంటున్నారు. ఇప్పుటి వరకు శ్రీనివాస్ తన పెయింటింగ్ చిత్రాలతో ఎన్నో ప్రదర్శనలు చేసారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, లక్నో, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాలలో చిత్రకళ ప్రదర్శనలు చేసారు. శ్రీనివాస్ వేసిన చిత్రాలకు ఎన్నో అవార్డులు, రివార్డులు పొందాడు. శ్రీనివాస్ కు చిన్నప్పటి నుండి చిత్రకళ మీద ఇష్టము ఉండటంతో ఇంటర్మీడియట్ తరువాత హైదరాబాద్ లోని శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ పైన్ ఆర్ట్స్, (ఉస్మానియా యూనివర్సిటీ) లో బ్యాచిలర్ ఆఫ్ పైన్ ఆర్ట్స్ పూర్తి చేసాడు, చిత్రకళ లో భిఎఫ్ఎ, టిటిసి పట్టా పొందారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కొన్ని సినిమాలకు పెయింటింగ్ లు వేసారు, కరోనాపై ఇతడు గీసిన చిత్రాలకు మంచి గుర్తింపు వచ్చింది. సామాజిక సమస్యలను ఇతివృత్తాలు గా తీసుకుని సృజనాత్మక చిత్రంగా గీయడం లో చిప్పకుర్తి శ్రీనివాస్ ది విలక్షణమైన శైలి.



శ్రీనివాస్ ప్రస్తుతం జైపూర్ మండలం లోని కుందారం ఉన్నత పాఠశాలలో ఆర్ట్ టీచర్ గా చేస్తున్నారు... ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చిత్రకళ లో అనేక రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు పంపించనని, అకాడమీ స్థాపించి దాని ద్వారా ఎంతో మందికి ఉచితంగా డ్రాయింగ్ తరగతులు నిర్వహించనని, ప్రభుత్వం నిర్వహిస్తున్న టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు (టిసిసి) పరీక్షలకు ఉచితముగా శిక్షణ ఇస్తున్నానని, ఎంతో మంది చిత్రకారులు గా తయారు చేసి వారికి పనిని కల్పించడం చాలా సంతోషము గా ఉందని, నాకు నచ్చిన పనిని పది మందికి నేర్పించడం చాలా సంతోషము అని అన్నారు...

### బోనాల పండుగ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం

## చేపట్టిన ఏర్పాట్లు, విద్యుత్ కాంతులతో బస్తీలు

కాంగ్రెస్ ప్రభుత్వానికి, సికింద్రాబాద్ ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకురాలు దొమ్మాటి నాగమణి



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్ ),జులై 16 : బోనాలు




పండుగ వేడుకల సందర్భంగా ఈరోజు ఇంద్రనగర్ నుండి శాంతినగర్ వరకు ఉన్న అన్ని దేవాలయాలలో కొత్త ఎల్ ఇ డి లైట్లు ఏర్పాటు చేయబడ్డాయి. తెలంగాణ ప్రభుత్వం మరియు మన సికింద్రాబాద్ ఇంచార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ కి అడ్డగుట్ట డివిజన్ సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఆరాధ్య దేవతల ఆదరించే దేవాలయాల నిర్మాణాలకు ప్రభుత్వ ప్రాముఖ్యత

### నియోజకవర్గంలో రు.3 కోట్ల 25 లక్షలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, వివిధ వర్గాల ప్రజలు ఆరాధ్యయించే ఇష్ట దేవతల ఆలయాలకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.గురువారం నియోజకవర్గంలోని పలు మండలాలతో పాటు ఉమ్మడి రేగొండ,గోరికొత్తపల్లి కేంద్రాలలో బీరన్న గుడి నిర్మాణానికి, రేగొండ మండల కేంద్రంలో రావులపల్లె పోచమ్మ గుడికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, తాసిల్దార్ శ్వేత, లక్ష్మి రాజయ్య, ఎంపీడీవో ఎం వెంకటేశ్వర్ రావు,గడ్డం రాంప్రసాద్ రావు, ఈ ఈ, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గంలో సి జి ఎఫ్ నుండి రు 3 కోట్ల 22 లక్షల రూపాయలను దేవస్థానాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ముందుగా ఉమ్మడి రేగొండ గోరి కొత్తపల్లి మండలం తో పాటు ఆజంనగర్,గొల్ల బుద్ధారం వీటిలో రామాలయాలు పోచమ్మ దేవాలయాలు పెద్దమ్మ దేవాలయాలకు ప్రజల కోరిన వెంటనే మంజూరు తీసుకొచ్చి వాళ్ళకి ఈ యొక్క శంకుస్థాపనలు చేయడం జరుగుతోందన్నారు. ఈరోజు ప్రజలు సాంప్రదాయ పద్ధతిలో పోచమ్మ తల్లి బోనాలు పెద్దమ్మతల్లి బోనాలు, రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు, అదేవిధంగా అంజన్న స్వామి రామాలయాలు కోసం ప్రజల కోరిక మేరకు నిధులను తీసుకురావడం జరిగింది అన్నారు. నిర్మాణాలకు శంకుస్థాపనలు అయినా పనులను అధికారులు సకాలంలో పూర్తి చేసి వీటిని ప్రజల కోరిక మేరకు వెంటనే ప్రతిష్ట చేసుకునేలా గ్రామాలలో ఆ నిర్వా కమిటీ గ్రామస్తులు అందరు కూడా సహకరించి వెంటనే పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ రజాక్, స్థానిక కార్యదర్శులు బాలవేణి రాంబాబు, తుల్జారాణి, కారో బార్లు ముష్క రమేష్, కట్ల నాగరాజు,రెండు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, సూధనబోయిన ఓం ప్రకాష్, తోకల సురేందర్ రెడ్డి, మేకల బిక్షపతి, భూపాలపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య , పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పత్తి ప్రభాకర్ ,మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, మోడెం ఉమేష్ గౌడ్,మటిక సంతోష్, మైస బిక్షపతి, కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పట్టేమ్ శంకర్, బండారి దేవేందర్, ముడతనపల్లి శంకరయ్య, జంగిటి సుధాకర్, క్యాసెట్టి రాజయ్య, నడిపెల్లి వెంకట్రావు,దుగ్యాల రాజేశ్వరరావు,పాత పెల్లి సంతోష్, అమ్ముల రాజయ్య, పంగ ఐలయ్య, పొనుగోటి వీరబ్రహ్మం, కోలపాక సాంబయ్య, సామల సురేందర్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మ కంటి రవి,బీరన్న గుడి అధ్యక్షుడు సూదనబోయిన కృష్ణమూర్తి యాదవ్, ఉపాధ్యక్షులు ఉడత రమేష్ యాదవ్,గ్రామ కమిటీ అధ్యక్షుడు పుట్ట రవి బాలయ్య పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు తొట్ల కుమారస్వామి గోరి కొత్తపల్లి మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల ప్రభాకర్ మండల నాయకులు సాదు బిక్షపతి జూపాక మొగిలి సూదేన బోయిన రాజయ్య సందెల మధుకర్ , ఉమ్మడి మండల బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్ యూత్ నాయకులు అచ్చ దేవేందర్ జూపాక అశోక్ గూడ నరేష్ వర్మ పల్లెవెన తిరుపతి తదితరులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# జమ్మికుంట బిజెపిలో వర్గ పోరు లేదు

సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం



హుజురాబాద్ నియోజకవర్గం ప్రతినిధి - దిడ్డి మధు (శుభోదయం న్యూస్) జులై-17: జమ్మికుంట పట్టణంలో బిజెపి వర్గ పోరు అనే విషయం పై నిన్న ఈటెల రాజేందర్ గారి వర్గం సీక్రెట్ మీటింగ్ పెట్టుకుని వర్గ పోరు నడుస్తుందని తెలియజేశారు అసలు బిజెపి పార్టీలో వర్గ పోరూ అనేది ఉండదు కావల్చుకుని పార్టీని బదనాం చేయడానికి తప్ప మరొకటి ఏమీ లేదు పార్టీనీ నమ్ముకుని ఉన్న వ్యక్తులకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న వ్యక్తులకు పార్టీ ఏదో ఒక రోజు గుర్తింపునిస్తుంది. ఆనాడు నరేంద్ర మోడీఒక బీజేపీ పార్టీ కార్యకర్త అలాగే ఆయన కార్యకర్తగా ఉంటూ చాయ్ అమ్ముకునే వ్యక్తి కానీ ఈ రోజు ఆయన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాడు కాబట్టి ఈ రోజు ప్రధానిగా అవకాశం ఇచ్చి పార్టీనీ ముందుకు సాగిస్తుంది అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ ఒకనాడు బిజెపి కార్యకర్తగా పని చేసే ఆ తర్వాత పార్టీకి కార్యకర్తగా ఉంటూ ముందుకు సాగిస్తూ కెడీసీసీ మెంబర్ గా ఉండి ఆ తర్వాత కార్పొరేటర్ గా గెలిచి ఈనాడు ఒక కేంద్ర మంత్రిగా ఉన్నారు అంటే దీని అంతటికి కారణం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటం. కొత్త పాత అని తేడా ఏమీ లేదు పార్టీ జెండా కింద పార్టీ సిద్ధాంతాల కింద బిజెపి పార్టీకి అందరూ సమానులే ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్త గుర్తుపెట్టుకుని పార్టీ సిద్ధాంతాల కింద కట్టుబడి పని చెయ్యండి పదవులు అవే వస్తాయి అని వారు అన్నారు.

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం

## మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా డోంగ్లి శ్రీనివాస్. ..




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా డోంగ్లి శ్రీనివాస్ గారిని ని నియమిస్తూ తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా డోంగ్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తూ నా పై నమ్మకం మీద నాకు ఇచ్చిన ఈ పదవికి తగిన న్యాయం చేసి క్రమశిక్షణ భావనతో ఉంటు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కార్యక్రమాలను, బీసీల సమస్యల పైన బీసీల హక్కుల కోసం పోరాడుతానని చెప్పారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్ ఓ బి సి జాతీయ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు నరిగే ప్రవీణ్ కుమార్ పటేల్, తెలంగాణ బీసీ మహిళా రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, రాష్ట్ర అధ్యక్షులు పేదల రిజర్వేషన్ పోరాట సమితి గిరగాని బిక్షపతి గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం పెంట అజయ్ పటేల్, ముషీరాబాద్ నియోజక వర్గం అధ్యక్షులు చామల లవ కుమార్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎర్రం సంజీవ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

### ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి హామీ పనులను

## పరిశీలించిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి, మొగిలిపాక, కేర్చిపల్లి,పులిగిల్ల , కంచనపల్లి,దాసిరెడ్డిగూడెం గ్రామాలలో ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి సానిటేషన్,ఉపాధి హామీ పనులు మరియు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పరిశీలన చేయడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవెల్ నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తెలియజేశారు.ఉపాధి హామీలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం,ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీ నరేందర్,జే సైదులు, పి.స్నేహలత,వీ మత్స్యగిరి,బి పావని, ఎం సరిత తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఏఎన్ఎం గా శోభారాణికి

## ప్రశంసా పత్రం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరుణ్ లోని ప్రభుత్వ గ్రామీణ వైద్యశాలలో వైద్యసిబ్బంది ఏఎన్ఎం గా శోభారాణి,ఆశా కార్యకర్తగా రాణి విధులు నిర్వహిస్తున్న వీరికి ఈ ప్రాంతంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ఎక్కువ మొత్తంలో కుటుంబ నియంత్రణ చికిత్సలు చేయించి ఉత్తమ సేవలు అందించిన సందర్భముగా ఉన్నత అధికారులు గుర్తించి వారికి గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్, జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ యశోద,వేములకొండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రభుత్వ సంస్థ

## రామగుండం ఏరియా1 ఆధ్వర్యంలో వన మహోత్సవం

ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలను నాటిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): వన మహోత్సవంలో భాగంగా నాలుగు లక్షల మొక్కలను నాటాలని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఐదు ఆవరణలో ఈరోజు జరిగిన వన మహోత్సవం లో ఎమ్మెల్యే, సింగరేణి అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని వెయ్యి మొక్కలు నాటారు.అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు




నాటాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వంతో పాటు సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు వారి ప్రాంతాన్ని టూరిజం ఏర్పాటు కోసం ప్రయత్నిస్తామన్నారు. అదేవిధంగా ఎన్టీపీసీ లో 55 వేల కోట్లతో విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నా మన్నారు.మూతపడిన మేడిపల్లి సింగరేణి ప్రాజెక్టు పై 3 వేల కోట్లతో హైడల్ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు.నియోజక వర్గాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి 1 జిఎం లలిత్ కుమార్ సింగరేణి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

### స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 ర్యాంకుల్లో

## ఉత్తమ ర్యాంకు సాధించిన రామగుండం నగరం

అధికారులను, సిబ్బందిని అభినందించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ జె.అరుణశ్రీ



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 ర్యాంకుల్లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించింది. దేశవ్యాప్తంగా 4589 పట్టణాలతో పోటీ పడి 216 వ ర్యాంకు సాధించడం విశేషం . అలాగే తెలంగాణ రాష్ట్రంలోని 143 మునిసిపాలిటీలలో 28 వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మల్కాపూర్ వద్ద నిర్మించిన ఎఫ్ సి టి పి ఉపయోగంలోకి తీసుకు రావడంతో రామగుండం నగరం కు ఓ డి ఎఫ్ ప్లస్ ప్లస్ హోదా దక్కింది. రామగుండం నగరం మెరుగైన ర్యాంకు సాధించడానికి ఈ హోదా తోడ్పడింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదలకు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. కాగా రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించడానికి కృషి చేసిన అధికారులు ,సిబ్బందిని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అభినందించారు.

### రామగుండం మండల నూతన

## విద్యాశాఖ అధికారిగా జింక మల్లేశం



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): రామగుండం మండల విద్యాశాఖ అధికారిగా ఖని జిల్లా పరిషత్ బాలికొన్నత హై స్కూల్ హెడ్ మాస్టర్ జింక మల్లేశంకు స్థానం కల్పించారు. డీఈవో గురువారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఉన్న ఎంఈఓ గడ్డం చంద్రయ్య స్థానంలో మల్లేశంను నియమించారు. చంద్రయ్య మీద వచ్చిన ఫిర్యాదులతో ఈ మార్పు జరిగినట్టుగా ప్రచారం జరుగుతుంది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలని ఆకస్మిక తనిఖీ చేసిన ఇంటర్ బోర్డ్ జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోనీ ఎన్ ఆర్ ఐ డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి సాధన సహకారంతో నిర్మించబడిన శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజు ఇంటర్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి కళాశాల వసతులు పరిశీలించారు.అనంతరం వారు విద్యార్థులతో మాట్లాడుతూ కష్టంతో కాకుండా విద్యను ఇష్టంతో చదివి తల్లిదండ్రులకు కళాశాలకు అధ్యాపకులకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ కమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం కళాశాలలో అడ్మిట్ అయిన విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పరుశురాములు, వెంకటాచారి,బిక్షం, మురళి,సైదా, గోపీనాథ్ తదితర అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నరు.

## ఏ.వి. కళాశాలలో ముగిసిన "రీసెర్చ్ మెథడాలజీ - హ్యాండ్స్-ఆన్ డేటా అనాలసిస్"పై రెండు రోజుల కార్యశాల



హైదరాబాద్, శుభోదయం న్యూస్: హైదరాబాద్ లో గల ప్రముఖ కళాశాల ఏ.వి. కళాశాల ఆఫ్ ఆర్ట్స్, సైన్స్ - కామర్స్ (స్వాయత్త), హైదరాబాద్ లోని బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో "రీసెర్చ్ మెథడాలజీ - హ్యాండ్స్-ఆన్ డేటా అనాలసిస్" అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్ జూలై 16 మరియు 17 తేదీలలో ఏవీపీజీ గదిలో నిర్వహించబడింది.

వర్క్‌షాప్ మొదటి రోజు రీసెర్చ్ మెథడాలజీ, నమూనా ఎంపిక సాంకేతికతలు, గవేషణా నైతికత, మరియు రిపోర్ట్ రైటింగ్ వంటి అంశాలపై ప్రఖ్యాత విద్యావేత్తలు డా. మాలతి దేవి పర్దే మరియు డా.



పి.ఏ.ఎల్.ఎన్.ఎస్. కళ్యాణి శిక్షణను అందించారు.

రెండవ రోజు ప్రత్యేక ఆకర్షణగా డా. జి.ఎన్.ఆర్. ప్రసాద్ అడ్వాన్స్‌డ్ ఎక్సెల్ ఉపయోగించి డేటా అనాలసిస్ పై ప్రాక్టికల్ సెషన్ నిర్వహించారు. ఈ సెషన్‌లో విద్యార్థులకు గణాంక సాఫ్ట్‌వేర్ ఆధారంగా వాస్తవ డేటాను విశ్లేషించడంపై నైపుణ్యం కలిగించబడింది. విభాగ ఇంచార్జ్ హెడ్ శ్రీమతి అర్చనా భగనగారే ఈ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించిన టీంను అభినందిస్తూ, గౌరవ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. బిజినెస్ విద్యార్థుల పరిశోధన సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని ఆమె తెలిపారు. పీజీ సెంటర్ డైరెక్టర్ డా. ఎస్. గోపి కృష్ణ విద్యార్థులకు ప్రయోజనం కలిగే ఈ తరహా కార్యక్రమాల్ని ప్రోత్సహిస్తూ, బోధనా సిబ్బందిని మరియు శ్రీ మద్దెర్ల కిరణ్ కుమార్ రెడ్డిని అభినందించారు. ఈ వర్క్‌షాప్ చివర్లో ప్రశ్నోత్తరాలు, సర్టిఫికెట్ పంపిణీ మరియు ఓటు ఆఫ్ థ్యాంక్స్ కార్యక్రమం నిర్వహించబడింది. పాల్గొన్న విద్యార్థులు కార్యక్రమాన్ని ఉపయోగకరంగా భావించి, పూర్తి సంతృప్తిని వ్యక్తపరిచారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర సినిమా ప్రదర్శన

### ముఖ్యఅతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొ మ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 17: ఏఐసీసీ అగ్రనాయకులు, లోక్ సభా పక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు, వైట్ టీ షర్టు ప్రోగ్రాంలో భాగంగా ,అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆదేశాల మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈరోజు నియోజకవర్గంలోని రసూల్ పుర గన్ బజార్ కమ్యూనిటీ హాల్ లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులకు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర సినిమాను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై సినిమా ప్రదర్శనను ప్రారంభించి ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన యువజన కాంగ్రెస్ నాయకులను అభినందించారు. స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ గారి పాత్ర మరువలేనిదని, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సిద్ధించేలా కృషి చేసిన మహనీయుడని, హింస ద్వారా ఏది సాధ్యం కాదని కేవలం అహింసతోనే ఎటువంటి కార్యాన్నైనా సాధించవచ్చని నిరూపించినది మన స్వాతంత్ర పోరాటమని, అటువంటి మహనీయుని చరిత్ర భావితరాలకు కూడా తెలిసేలా ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, విద్యార్థినీ విద్యార్థులు కూడా ఆ మహాత్ముని బాటలో నడిచి మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని, దేశానికి అవసరమైనప్పుడు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.ఈ ప్రదర్శన కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హైదర్, నాయకులు నరేష్, శాంసన్ రాజు,తౌఫిక్, యాదగిరి, నాగేష్ యాదవ్,సదానంద్, ఆంజనేయులు,సందీప్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్మాయి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవగాహన సదస్సు

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కడారం వినయ్ కుమార్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జులై 17: బడుగు బలహీనల వర్గాల ఆశాజ్యోతి న్యాయ కోవిదుడు ముక్ నాయక్ పత్రిక సంపాదకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో ఎక్మాయి గ్రామం గురువారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవగాహన సదస్సు సభ ఏర్పాటు చేశారు ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అధ్యక్షులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాదారం వినయ్ కుమార్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసి భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ మాల మాదిగలకే పరిమితం కాదు అన్ని కొంతమంది తమ పబ్బం గడుపుతున్నారని వారు అన్నారు ఈ సందర్బంగా అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు మాట్లాడుతూ సంఘాలు సంఘటితమై తమ హక్కుల కోసం పోరాటం చేయాలని వారు కొనియాడారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ బోధించు! సమీకరించు!! పోరాటం!!! నినాదంతో రాష్ట్రంలో గొప్ప యువజన సంఘంగా కొనసాగుతుంది. అని అన్నారు ఈ సందర్బంగా అలిండియా అంబేద్కర్ యువజన సంఘం గేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కా నాగరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో 1977 లో ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘంగా ఏర్పాటు జరిగి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు జరిగింది అన్నారు అమరవీరుల త్యాగంతో కొనసాగుతున్న సంఘం అంబేద్కర్ సంఘం అన్ని అన్నారు అంబేద్కర్ యువజన సంఘంలో సభ్యులుగా కొనసాగడం అంటే అదృష్టంగా భావించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అప్పల రాజు, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రభు, మాజీ ఎంపీటీసీ మాల కాశప్ప,మాల బసప్ప, పుషముల్లా షామప్పా, జిల్లా శంకర్,పోషముల్లా వెంకటప్ప, మాల శ్రీమంత్, ముటుపూర్ రాజు, మాల వెంకటప్ప, లక్మారి షమప్ప లక్మారి తమప్ప, వెంకటప్ప, మాల ఉషానప్ప పాల్గొన్నారు.

## కొత్త పుంతలు తొక్కుతున్న కల్తీకల్లు వ్యాపారం..





పాపన్నపేట, జులై 17, (శుభోదయం న్యూస్): కల్లు.. కల్లు.. కల్లమ్మ.. కల్లు.. మీ ఇంటికి వచ్చాం మీ గల్లి కొచ్చాం త్వరపడండి అమ్మ త్వరపడండి అంటూ ఆటోలలో కల్లు పెట్టెలు పెట్టుకుని మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కల్లు అమ్మకాలు కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం లైసెన్స్ ఉన్న జాగలే కల్లు అమ్మకాలు చేయాలి. టిఎఫ్టి, ఎస్ఎఫ్టి అనే లైసెన్సులు ఉంటాయి. అవి ఉన్న జాగలే అమ్మకాలు కొనసాగించాలి కానీ, కొంతమంది ఎలాంటి లైసెన్సులు లేకుండా నిబంధనలను తుంగలో తొక్కి ఆటోలపై ఇంటింటికి తిరుగుతూ కల్తీకల్లు అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఆటోకు మైకు పెట్టుకొని మరి మైక్‌లో అనౌన్స్ చేస్తూ సైతం అమ్మకాలు జరుపుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ ఆటో కల్లు తాగని వారి ఇంటి ముందు ఆపడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్తీకల్లు ఆటో ఇంటి ముందు ఆగడంతో సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

## ప్రజల పక్షాన పోరాటానికి వైఎస్సార్సీపీ ఎప్పుడు సిద్ధం : నేదురుమల్లి

వెంకటగిరి నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): ప్రజల పక్షాన పోరాటానికి వైఎస్ఆర్సిపి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలోని ఎన్ జే ఆర్ భవన్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మేనిఫెస్టోను మాయం చేసిన చరిత్ర టిడిపి అని, ఈ దఫా మేనిఫెస్టోను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన వైనాన్ని ప్రజలకు వివరించాలని వైఎస్ఆర్సిపి అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టారన్నారు. ఇప్పటికే జిల్లా నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలను పూర్తిచేసుకుని మండల స్థాయికి కార్యక్రమాలు చేపట్టామని త్వరలో గ్రామస్థాయిలో ఈ కార్యక్రమం ప్రతి ఇంట చంద్రబాబు చేసిన మోసాన్ని వివరిస్తామన్నారు వైయస్సార్సిపి హయాంలో ఐదేళ్ల కాలంలో పార్టీలకు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన చరిత్ర వైఎస్ జగన్ దే అని, రెండేళ్లలో రాబోయే జెమిలి ఎన్నికల్లో మళ్లీ వైఎస్ఆర్ సీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నేదురుమల్లి స్పష్టం చేశారు. ఆరోపణ రాగానే రాజీనామా చేసి నైతికత విలువలు చాటిన నాయకుడు,అప్పటి సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి అని అన్నారు.1992లో ముఖ్యమంత్రిగా పనిచేసిన నేదురుమల్లి జనార్దన్ రెడ్డి మెడికల్ కాలేజీ, గ్రానైట్ గనుల లీజు వ్యవహారంలో ఆరోపణలు రాగానే ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లో ఉన్నత నైతిక ప్రమాణాలను చాటిన నాయకుడు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి అని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాజీనామా చేసి హైకోర్టును ఆశ్రయించి తప్పు చేయలేదని నిరూపించి కోర్టు ద్వారా క్లీన్ చిట్ తీసుకున్నారని గుర్తు చేశారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి స్వాతంత్రం రాక మునుపు 1935 లో ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి పేదలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ రాజకీయ ప్రవేశానంతరం 1978లో



మంత్రి పదవి రాగానే ఆ సొసైటీ నుంచి బయటికి వచ్చేసారని తెలిపారు. అప్పట్లో తాను శ్రీకాకుళం విజయనగరంలో గ్రానైట్ వ్యాపారం చేస్తుండే వాడినని ఈ క్రమంలోనే ప్రకాశం జిల్లాలో గ్రానైట్ క్వారీ కోసం దరఖాస్తు చేసుకున్నానని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. జనార్దన్ రెడ్డి హయాంలో స్థాపించిన ఎడ్యుకేషనల్ సొసైటీ కి మెడికల్ కాలేజీ, తనకు గ్రానైట్ క్వారీ లీజు అంశాలు పై ఆరోపణలు రాగా రాజీనామా చేయడంతో పాటు ఆ రెండు అంశాలను ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రద్దు చేశారని తెలిపారు. అంతటి నిబద్ధత చాటిన నేత జనార్దన్ రెడ్డి అప్పట్లో వెంకటగిరి ఎమ్మెల్యే గానే ఉన్నారని ఆ పదవికి వన్నె తెచ్చారన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి అడుగుజాడల్లో వెంకటగిరి అభివృద్ధికి తమ కుటుంబం ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని ఈ ప్రాంత ప్రజలతో విడదీయరాని అనుబంధం తమకు ఉందని, ఈ ప్రాంత ప్రజలు ఆదరిస్తే భవిష్యత్తులో వెంకటగిరి నీ మరింత అభివృద్ధి చేసి నేదురు మల్లి కుటుంబం పేరును నిలబెడతామన్నారు

అధికార పార్టీ తప్పులను ఎత్తిచూపడం ప్రతిపక్ష నేత బాధ్యతగా భావిస్తా... ప్రభుత్వం మీద బురద చల్లడం కాదు గాని ఇక్కడ జరుగుతున్న తప్పులను ఎత్తిచూపడం ప్రతిపక్ష పార్టీ నేత బాధ్యతగా తాను భావిస్తానని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యే కురుగొండ్ల రాజీనామా కోరటం లేదని నమ్మి గెలిపించిన వెంకటగిరి ప్రజలకు మంచి పరిపాలన అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. డక్కిలి మండలం నర్స నాయుడు పల్లి పెద్ద చెరువులో మట్టిని తరలించి ప్రైవేట్ లేఔట్లను చదును చేస్తున్నారని అధికారులకు ఆ ప్రాంత రైతులు మొరపెట్టుకున్న వారు స్పందించలేదంటే ఎంతటి రాజకీయ అండ ఉంటుందో దానిని దానికి సంతకాలు ఉంటాయని ప్రశ్నించారు పోలీస్ స్టేషన్లో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయాల్లో మామూళ్లపై మౌఖిక ఆదేశాలే కానీ ఎక్కడా సంతకాలు ఉండవన్నారు. డక్కిలి మండలంలో ఒకేసు వ్యవహారంలో హైకోర్టు స్టేటస్ కో ఇచ్చిన అక్కడి రెవెన్యూ అధికారులు దానిని ధిక్కరిస్తున్నారంటే అది రాజకీయ ఒత్తిడి కాదా అని ప్రశ్నించారు అధికారులు అధికార పార్టీకి కాస్త ఎక్కువ మేలు చేయవచ్చుగాని, ప్రతిపక్ష పార్టీలకు అన్యాయం చేయకూడదని సూచించారు. కూటమి ప్రభుత్వం పించన్లు పెంచి ఎంతమందికి కూత విధించిందో, అమ్మ ఒడి పథకానికి పేరు మార్చి ఎంత మందికి అనర్హత వేటువేసిందో, వైయస్ఆర్సీపీ హయాంలో చేనేత కార్మికులకు అందిస్తున్న నేతన్న నేస్తం పథకం ఏమైందో, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెల నెల రూ 1500, నిరుద్యోగ భృతి 3000 అందడం లేదని ప్రజలు ప్రభుత్వంపై గుర్రు గా ఉన్నారన్నారు మోసం చేయడం మాయ మాటలు చెప్పడం వైయస్సార్సీపి నైజం కాదని ఇప్పటికే ప్రజలు గుర్తించి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## చిన్నారి మైథిలిని ఆశీర్వదించిన పామూరు మండలం వైఎస్సార్‌సీపీ నాయకులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం బలిజిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఒంటెలు ప్రసాద్-వెంగమ్మ గార్ల కుమార్తె మైథిలి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పామూరు మండలం లివైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో తాళ్ల నాగేశ్వరరెడ్డి, కరణం వెంకట్రావు, చోడుబోయిన సంజీవ్, రామనబోయిన వెంకటేష్,శీదనబోయిన పెద్దన్న, శీదనబోయిన రమణయ్య, ఒంటెలు నాగ జయేంద్ర తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## ఎర్రగొండపాలెం రిజిస్ట్రేషన్ల శాఖలో డబ్బులిస్తేనే పని

### పలువురు డాక్యుమెంట్ రైటర్లే దళారులు

### ఆన్‌లైన్ విధానంలోనూ లొసుగులు పట్టించుకోని జిల్లా అధికారులు

ఎర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ వసూళ్ల దందా యథేచ్ఛగా సాగుతోంది. ప్రతి పనికీ పైసలు ముట్టజెప్పాల్సిందే. అప్పుడే ఫైల్ కదులుతుంది. ఇందుకు కొందరు డాక్యుమెంట్ రైటర్లు దళారుల అవతారమెత్తారు. స్థలం రిజిస్ట్రేషన్లలో సెంటుకు ఇంతంటూ ధరను నిర్ణయించి, తతంగం నడుపుతున్నారు. ప్రభుత్వం పారదర్శకతకు నూతనంగా తీసుకొచ్చిన ఆన్‌లైన్ విధానంలోనూ లొసుగులు అక్రమార్కులకు కలిసొస్తున్నాయి. గతంలో అధికారులకు పిర్యాదులు వెళ్లినా స్థానిక అధికారుల తీరులో మాత్రం మార్పురావడం లేదు. అవసరాలను ఆసరాగా చేసుకుని, క్రయవిక్రయదారుల జేబులను గుల్ల చేస్తున్నారు.



కార్యాలయాల మాటునే డాక్యుమెంట్ రైటర్లు

రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి. ఆయా కార్యాలయాల వద్ద డాక్యుమెంట్ రైటర్లు పెద్దఎత్తున దుకాణాలు తెరిచారు. వీరిలో చాలా మంది అధికారులు, క్రయవిక్రయదారులకు దళారులుగా మారి, అక్రమ వసూళ్లకు తెరలేపారు. ఏకంగా కొందరు సబ్ రిజిస్ట్రార్లే తమకు అనుకూలమైన కొందరు రైటర్ల ద్వారా ఈ తరహా దందా సాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రెండేళ్ల కిందట పబ్లిక్ డేటా ఎంట్రీ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానం అమలు చేసింది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఈ విధానం అమలు కాకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికీ పాత పద్ధతిలోనే డాక్యుమెంట్ రైటర్ల ద్వారానే ఎక్కువ శాతం రిజిస్ట్రేషన్లు సాగుతుండటం చూస్తే ఏస్థాయిలో క్రయవిక్రయదారులను దోపిడీ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.ఇప్పటికైనా ఉన్నతధికారులుస్పందించి ఇక్కడ జరుగుతున్న దోపిడీని అరికట్టాలని జనం కోరుతున్నారు.

## అనుమతి లేని నవోదయ కోచింగ్ సెంటర్లపై
# కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న నవోదయ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని గురువారం కడప ఎస్.ఎఫ్.ఐ కార్యాలయం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా చదువు పేరుతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల ను, విద్యార్థి తల్లిదండ్రులకు మోసమాట లు చెప్పి వేల రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకువాలని వారన్నారు. అలానే ముక్యంగా కడప, బద్వేల్, ప్రొద్దుటూరు పోరుమామిళ్ల ప్రాంతాల్లో వీధి కి ఒకటి కోచింగ్ సెంటర్ లు నడుతున్న ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వస్తున్నాయని అన్నారు.ఇప్పటి కైనా విచారించి అనుమతులు లేని కోచింగ్ సెంటర్ల ని సీజ్ చేసి యాజమాన్యాల పై క్రిమినల్ కేసు లు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ కడప నగర కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షులు శ్రీనువాసులు పాల్గొన్నారు.

## బద్వేల్ 9వ వార్డులో సుపరిపాలన కార్యక్రమం...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో తొమ్మిదో వార్డులో సుపరిపాలన కార్యక్రమం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు టిడిపి వార్డ్ ఇన్చార్జ్ మస్తాన్ బాబు మరియు మాజీ వైస్ చైర్మన్ రైస్ మిల్ ప్రసాదు జనసేన నాయకులు చిన్ని సుబ్బారావు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ అధికారులకు తెలియజేస్తూ వారి సమస్యలను పరిష్కరించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రతి ఒక్క ఇంటికి అదే విధంగా ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ యొక్క లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొనడం జరిగింది..

## భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేసిన
# వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో స్వామివారి సజీవ సమాధి ప్రక్కనే ఉన్న మఠాధిపతులు నివసించే పూజ్యనీయ నివేదన మందిరంలో గురు పౌర్ణమి రోజున పూర్వపు మఠాధిపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారు రెండవ భార్య మారుతి మహాలక్ష్మమ్మ గారి ఆధ్వర్యంలో వారి కుమారుని చేత కేక్ కటింగ్ కార్యక్రమం చేయించడం ఎంతవరకు కరెక్ట్ స్వామివారి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న ఇలాంటి పనులు చేసే వాళ్ళు పీఠాధిపతి కి అర్హులా తక్షణమే ఈ కార్యక్రమం చేపట్టిన గురుపత్ని వారి కుమారులు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మఠాన్ని శుద్ధి చేసి స్వామివారిని సాష్టాంగ నమస్కారం చేసి క్షమాపణ కోరి యావత్ స్వామివారి భక్తకోటికి విశ్వబ్రాహ్మణ జాతికి క్షమాపణ చెప్పి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి లేదంటే ఈ విషయం ధార్మిక పరిషత్ లో పెట్టి ఎవరైతే ఈ కార్యక్రమానికి పాల్పడ్డారు వారందరి మీద కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## కేసులను ఛేదించడంలో సీఐ ప్రవీణ్ కుమార్,
## ఎస్ఐ వెంకటస్వామిల ప్రతిభ అమోఘం

### ఎస్పీ చేతులమీదుగా అవార్డులు







గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జులై 18 (శుభోదయం న్యూస్) : రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ కసాపురం ఎస్ఐ వెంకటస్వామిలు కేసుల చేదించడంలోజిల్లా స్థాయిలో ప్రశంసలు పొందుతున్నారు ఇప్పటికీ తమ పరిధిలో జరిగిన కేసులను త్వరితగతిన వారు చేదించడం ఉన్నతాధికార ప్రశంసను పొందింది మొన్న నకిలీ బంగారం కేసులను నిందితులను అరెస్టు చేశారు. దీంతో ఎస్పీ జగదీష్ బుధవారం ఎస్పీ కార్యాలయంలో రూరల్ ప్రవీణ్ కుమార్ కు కసాపురం ఎస్సై వెంకటస్వామిలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

## పద్మ భూషణ్ అవార్డు అందుకున్న
# ఏఐజి ఆస్పత్రి ఆసుపత్రి అధినేత.....

### నాగేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 18 (శుభోదయం న్యూస్) : హైదరాబాద్ ఎఐజి ఆసుపత్రి అధినేత కే నాగేశ్వర్ రెడ్డికి ఇటీవలే పద్మభూషణ్ అవార్డు వచ్చిన నేపథ్యంలో గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి గురువారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# బ్రహ్మంగారి మాస కళ్యాణం గోడ పోస్టర్లు ఆవిష్కరించిన శాసనసభ్యులు సుధాకర్ యాదవ్

బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు శ్రీవారి భక్తుల కోరిక మేరకు ప్రతి మాసం (నెలలో) శుద్ధ ద్వాదశి రోజున శ్రీ మాతా గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవములను నిర్వహించుటకు అనుజ్ఞతో తొలి మాస కళ్యాణ మహోత్సవం గోడ పోస్టర్లను మైదుకూరు శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. గోడ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సాక్షాత్ విష్ణు స్వరూపులైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలందరూ విచ్చేసి తిలకించవలసిందిగా భక్తులను కోరారు. ఈ మాస కల్యాణ మహోత్సవం 06.08.2025 తేదీ 9 గంటలకు బ్రహ్మంగారి మఠం నందు లోక కళ్యాణము కొరకు ఈ కార్యక్రమ మహోత్సవము బ్రహ్మంగారి మఠ ప్రాంగణము నందు గల కళ్యాణ మండపం నందు నిర్వహించబడుతుంది. కావున భక్తులెల్లరు స్వామి వారి కళ్యాణం తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మఠం ఫిట్ పర్సన్ శంకర్



బాలాజీ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, నాయకులు యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారానికై విద్యార్థి లోకం పోరాటాలకు సిద్ధం కావాలి : ఏఐఎస్ఎఫ్




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 18 (శుభోదయం న్యూస్): విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు విద్యార్థులు పోరాట బాట పట్టాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారుఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామివ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎండిఏ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మన ప్రభుత్వం అధికారంలోకి వంద రోజుల్లో వస్తే విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్ డి ఏ ప్రభుత్వం నాయకులు అనేక హామీలు ఇచ్చి విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులకు మాయమాటలు పెట్టి ఓట్లు వేపిచ్చుకొని గద్దెనెక్కి సంవత్సరం గడిచిన నేటికీ విద్యారంగా సమస్యలు పేరుకుపోయాయని మండిపడ్డారు. యువగలం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్లు బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి, ఆ హామీని మరిచిపోయాయని మళ్లీ పడ్డారు. మేము అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కాదు, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయమని అడుగుతున్నామని మండిపడ్డారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులు దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జులై 11వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలలో కలెక్టరేట్ కార్యాలయం వేలాదిమంది విద్యార్థులతో ధర్నాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం చీమ పుట్టినట్టు కూడా లేదని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలు విద్యను అభ్యసిస్తున్న ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల కేజీబీవీ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు ఉంచాలి గత కొన్ని నెలల నుంచి బకాయిలు ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో విద్యార్థి లోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆంజనేయులు వెంకట్ నాయక్ నరసింహ యాదవ్ వంశీ మంజు రమణయ్య ఉమామహేష్ వినోద్ అఖిల్ రోహిత్ శివమణి సమీర్ నాని రాజు శశి పవన్ మురళి పండు మున్నా నవీన్ అరుణ్ సాయి ఓబులేష్ రాకేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


# యాదవ్ రెజిమెంట్ ను వెంటనే అమలు చేయాలి

బొట్లా రామారావు యాదవ్, బొట్లా సుబ్బారావు యాదవ్

ఒంగోలు, శుభోదయం న్యూస్: భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్ (యాదవ రెజిమెంట్) ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు నగరం లో యాదవుల భారీ బైక్ మరియు కార్ల ర్యాలీ జరిగింది. పెళ్లూరులోని గంగమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. 1962, నవంబర్ 18న రెజాంగ్ లా వద్ద జరిగిన భారత్ - చైనా యుద్ధములో 114 మంది యాదవ సైనికులు వీర మరణము పొందిన స్థలము నుండి పవిత్ర మట్టిని తీసుకోని కలశములో నింపి యాదవ సైనికుల వీర త్యాగానికి గుర్తుగా లక్ష కిలోమీటర్ల కలశ రథ యాత్ర దేశం మొత్తం అన్ని రాష్ట్రాలలో జరుపుచున్న సందర్భంగా గురువారం ఉదయం ఈ యాత్ర ఒంగోలుకు చేరుకున్నది. భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్ (యాదవ రెజిమెంట్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారత దేశ మొత్తం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రెజాంగ్ లా కలశ యాత్ర ను అఖిల భారత యాదవ మహా సభ ప్రారంభించినది. 1962, నవంబర్ 18 న రెజాంగ్ లా వద్ద జరిగిన భారత్ - చైనా యుద్ధములో 114 మంది యాదవ సైనికులు వీర మరణము పొందిన స్థలము నుండి పవిత్ర మట్టిని తీసుకోని కలశములో నింపి యాదవ సైనికుల వీర త్యాగానికి గుర్తుగా కలశ రథము దేశం మొత్తం అన్ని రాష్ట్రాలలో యాత్ర జరుగుచున్నది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరి యాదవ్ మాట్లాడుచూ ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన 8 యుద్ధాల్లో రెజంగ్లా యుద్ధం చాలా ప్రాముఖ్యత కలిగినది. ఇది దేశానికి గర్వకారణం అని 18 నవంబర్ 1962 న, భారతదేశంలోని లడఖ్లోని రెజంగ్లా వద్ద చైనా తో పోరాడిందని, కుమావోన్ రెజిమెంట్ లో 120 మంది యాదవ సైనికులు ఉన్నారు. వీరికి మేజర్ షైతాన్ సింగ్ నాయకత్వం వహించారని 120 మంది అహిర్ లు (యాదవ సైనికులు) భారతీయ సైనికులు - 5000 మంది చైనా దళాలను ఎదుర్కొన్నారు.



ఈ దాడిలో 1310 మంది చైనా సైనికులను హతమార్చారని 114 మంది ధైర్యవంతులైన యాదవ రెజిమెంట్ కు చెందిన సైనికులు భారతమాత రక్షణలో అమరులయ్యారన్నారు. రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలు అధ్యక్షులు బొట్లా రామారావు మాట్లాడుచూ రెజంగ్లా యుద్ధ భూమిని 3 నెలల తర్వాత అనగా 10 ఫిబ్రవరి 1963న సందర్శించిన భారతీయ రక్షణ శాఖ శోధన బృందం నిర్ఘాంత పోయే విషయాలను చవిచూసింది. చనిపోయిన యాదవ వీరుల ఘనీభవించిన మృతదేహాలు, అప్పటికీ వారి చేతుల్లో తుపాకీలను పట్టుకుని, వారి శరీరం లో ఛాతీపై బుల్లెట్ల గాయాలను కలిగి ఉన్నాయి అని గ్రహించడమైనదని, యాదవు ల శౌర్యం వలనే చైనా దురాలోచన ప్రయత్నాన్ని విజయవంతంగా ఆపడమే కాకుండా, చుషుల్ విమానాశ్రయాన్ని రక్షించకల్గింది, తద్వారా లడఖ్



ప్రాంతమంతా చైనా ఆక్రమించకుండా నిరోధించింది. వీరి జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం భారత రక్షణ శాఖ రెజాంగ్లాలో అహిర్ ధామ్ ను నిర్మించారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు బొట్లా సుబ్బారావు మాట్లాడుచూ ఎందరో యాదవులు భారత దేశ రక్షణ కొరకు అనేక యుద్దాలలో యుద్దాలు చేసి భారత మాత ఒడిలో అమరులయ్యారని, వీరి త్యాగానికి గుర్తుగా యాదవ్ రెజిమెంట్ ను సాధించాకోవాలని, ఈ యాత్ర ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం యాదవ్ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని, లేకపోతే దశల వారీ గా ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. జోన్ అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి యాదవ్ మాట్లాడుచూ స్వతంత్ర పోరాటంలోనూ, దేశ రక్షణ కోసం ఎన్నో ఏళ్ళుగా ముందుండి పోరాడి త్యాగం చేసిన (అహిర్) యాదవుల కోసం అహిర్ రెజ్మెంట్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని యాదవుల సౌర్య పరాక్రమాలు దేశ ప్రజలకు తెలియజేసి న్యాయమైన యాదవ రెజిమెంట్ డిమాండ్ తో ఒక లక్ష కిలోమీటర్ ల కలశ యాత్ర ను అఖిల భారత యాదవ మహాసభ నిర్వహిస్తోన్నదన్నారు. కలశ యాత్ర కన్వీనర్ దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన 8 యుద్ధాల్లో రెజంగ్లా యుద్ధం చాలా ప్రాముఖ్యత కలిగినది అని అన్నారు. కార్పోరేటర్ నాగం వెంకట శేషయ్య మాట్లాడుచూ 114 మంది ధైర్యవంతులైన యాదవ రెజిమెంట్ కు చెందిన సైనికులు భారతమాత రక్షణలో అమరులయ్య వీరి జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం భారత రక్షణ శాఖ రెజాంగ్లాలో అహిర్ ధామ్ ను నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుట్టుబోయిన కోటి యాదవ్, కొత్తగొర్ల వెంకటేశ్వర్లు యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు శంకర్ యాదవ్, మల్లెబోయిన రాజు, పెద్దన్న యాదవ్, చెన్నుబోయిన మస్తాన్ రావు యాదవ్, కసిబిసి నాగేశ్వరరావు,ఆవుల రాధాకృష్ణ, పిగిలి శ్రీను,బొట్లా మాల్యాద్రి, కృష్ణ యాదవ్, ఆర్కే యాదవ్, బొడ్డు వేణు, బొబ్బాల భాను, మోడుబోయిన నాగేశ్వరరావు, పేరయ్య, రాజ్యలక్ష్మి, తో పాటు యాదవ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## చిన్న సమస్యకూ పరిష్కారం ఇవ్వడమే మా ధ్యేయం!. - హరీష్ బాబు



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో " నరేంద్ర"( శుభోదయం న్యూస్): ధర్మవరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి గౌరవనీయులు సత్య కుమార్ యాదవ్ ఇటీవల నిర్వహించిన పాదయాత్ర ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించింది. పాదయాత్ర సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ పరిష్కార చర్యలు ప్రారంభించింది. సిద్దయ్యగుట్ట ప్రాంతంలోని ఓల్డ్ మునిసిపల్ గెస్ట్ హౌస్ ప్రాంగణం నుండి విషసర్పాలు వెలువడుతున్నట్టు అక్కడి నివాసితులు మంత్రి కి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ప్రజల భద్రతను మొదటి ప్రాధాన్యంగా చూసే మంత్రి కుమార్ యాదవ్, సంబంధిత అధికారులకు తక్షణమే సూచనలు జారీ చేశారు, ఈ సందర్భంగా గురువారం ఉదయం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మునిసిపల్ కమిషనర్ శ్రీ ప్రమోద్ కుమార్, ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్శన సందర్భంగా అధికారులు ఆ ప్రదేశాన్ని తక్షణ శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకూడదన్న లక్ష్యంతో ఆ ప్రదేశాన్ని ఒక చిన్న పార్క్గా అభివృద్ధి చేయడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, సురక్షితమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం చేయడం కోసం అధికారులకు హరీష్ బాబు అనేక సూచనలు ఇచ్చారు. ప్రజల భద్రత మరియు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వ యంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని హరీష్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రి పాదయాత్ర కేవలం సందర్శన స్థాయిలో నిలకడపడకుండా, ప్రజల సమస్యలు నేరుగా విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఒక ప్రజానుకూల మాదిరిగా నిలుస్తోంది. ప్రజల విశ్వాసానికి తగ్గట్టు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి సమస్యను చురుకుగా పట్టుకుని పరిష్కారం దిశగా అడుగులు వేస్తోందని, ధర్మవరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని హరీష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా అధ్యక్షులు ఓబులేష్, ఓం ప్రకాష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం నూతన కమిటీ ఏర్పాటు



తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్ ). తనకల్లు రైతు సంఘం నూతన కమిటీనీ బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న జిల్లా అధ్యక్షులు హరి హాజరు కావడం జరిగింది వాల్ సమక్షంలో రైతు సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది 20 మంది సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ నూతన కమిటీ మండల రైతు సంఘం మండల కార్యదర్శిగా బి ప్రభాకర్ నాయక్ అధ్యక్షులుగా నాగేంద్ర నాయుడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వివి రమణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్వి రమణ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం శివన్న సిఐటియు మండల కార్యదర్శి ఒంటెద్దు వేమన్న తదితరులు పాల్గొన్నారు

# సుపరిపాలనలో తొలి అడుగుతో దూసుకుపోతున్న మహాకూటమి ప్రభుత్వం




తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం బాలసముద్రం పంచాయతీ చంద్రబాబు నాయుడు కాలనీ మరియు కొక్కంటి క్రాస్ నందు మహిళా నాయకురాలు జుబేదా అధ్వర్యంలో ఇంటింటికి సుపరిపాలన పాంప్లెట్ ఇస్తూ ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం ఈ సందర్భంగా మహా కూటమి అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో మహాకూటమి ప్రభుత్వం ప్రజలకు ఏ ఏ సంక్షేమ పథకాలు అందిచ్చిందో ఇంకా అందాల్సినవి ఏవైనా ఉన్నాయో ఇంటింటి ప్రోగ్రాంలో ఈరోజు ప్రజలకు వివరించడం జరిగినది 4000 రూపాయలు పెన్షన్ ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే ఒక్కొక్కరికి 13000 చొప్పున ఇవ్వడం జరిగింది సంవత్సరానికి మూడు సిలిండర్లు ఫ్రీగా ఇవ్వడం జరిగింది మెగా డీఎస్సీ ప్రవేశం పెట్టడం జరిగింది ప్రతి పంచాయతీలో సిసి రోడ్లు వేయడం జరిగింది రైతులకు అన్నదాత సుఖీభవ ఈ నెలలో జమ అవుతుంది రైతులకు సబ్సిడీ కింద డ్రిప్పులు ఇవ్వడం జరిగింది ఉచిత ఇసుక విధానం అమలు చేయడం జరిగింది. ఆగస్టు 15 తారీఖున మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమ్ములు చేయడం జరుగుతుంది గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను వారు అప్పులను సరి చేసుకుంటూ ప్రజలకు మంచి పాలన అందిస్తున్న మహాకూటమికి ప్రజలు నుంచి భారీ స్పందన లభిస్తుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తనకల్లు హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం వాల్మీకి జిల్లా అధ్యక్షుడు అశోక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోరే మహేష్ ఉపాధ్యక్షులు దళిత నాయకుడు పులికంటి నరసింహులు వెంకటేశు మంజుల యశోదమ్మ వేణుగోపాల్ నాయుడు కొట్టి శ్రీనివాసులు కోరే గణేష్ జమ్ము శివ గొందిపల్లి ఆదినారాయణ బెల్దర్ నర్సింహులు, భాష టైలర్ చిన్నప్ప పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై గోపి

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) : తనకల్లు ప్రాంతంలో దొంగతనాలు చేస్తున్న గ్యాంగ్ తిరుగుతున్నట్లు గుర్తించబడింది. వీరి వివరాలు: దాసరి వెంకన్న అలియాస్ చెంచు వెంకన్న, అతని అనుచరులు చెంచు సత్య హరి చంద్రుడు మరియు ఒక మహిళ %-% వీరంతా నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలానికి చెందినవారు. వీరుచేసే పనులు: తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు రహదారి పక్కన ఉన్న బంకులను పగలగొట్టి ఆహార పదార్థాలు, సిగరెట్లు, గ్యాస్ వంటి వస్తువులను దొంగతనం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి. ఇళ్లను తాళం వేసి వదిలే ముందు జాగ్రత్తలు తీసుకోండి పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి పోలీస్ హెల్ప్‌లైన్: 100 మనం జాగ్రత్తగా ఉంటేనే మన ఆస్తి రక్షితం! వారి గురించి సమాచారం తెలిస్తే తనకల్లు ఎస్సైని సంప్రదించగలరు ఫోన్ నెంబర్ 9346917118

# ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించిన విజిలెన్స్ అధికారులు.





నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలో శ్రీ వెంకట సాయి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువుల షాపుల్లో రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, విజిలెన్స్ ఎస్సై గోపాలుడు మండల వ్యవసాయ అధికారి స్వప్నిక తనిఖీ చేశారు. రైతులకు విక్రయించే ఎరువులు పురుగుమందులు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, రైతుకు కచ్చితంగా బిల్లులు వేసి ఇవ్వాలని,ఎరువుల నిలువలను స్టాక్ రిజిస్టర్ లను అనుమతి పత్రాలను పరిశీలించారు. సరైన ధృవ పత్రాలు లేనందువలన 9.24.24 ,17.12 టన్నుల ఎరువులు, 8,13,200 రూపాయలకు తాత్కాలికంగా నిలిపివేశారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ






నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం మండల చాగణం నందు ఫంక్షన్ హాల్ లో వైయ స్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి చంద్రబాబు నాయుడు మీకు ఎంత అప్పు ఉన్నారో చూడవచ్చు అన్నారు, చంద్రబాబు నాయుడు ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు, మన జగనన్న ప్రతి ఒక్క నాయకుని కార్యకర్తని రాబోయే రోజుల్లో గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారన్నారు. ప్రతి గడప వద్దకు వెళ్లి జగన్ కి చంద్రబాబు కి మధ్య తేడా ని ప్రజలకు వివరించి వెంకటగిరి గడ్డ వైకాపా అడ్డగా పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడాలని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండల అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు భాస్కర్, స్థానిక గ్రామ నాయకులు సుబ్బారెడ్డి, కార్యకర్తలు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో జరుగుతున్న సైబర్ మోసాల విలువ!

## జనవరి-మే మధ్య రూ.7,000 కోట్లు సమర్పయామి

## విదేశీ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో భారతీయులు

## వల వేస్తున్న దక్షిణాసియా దేశాల సైబర్ నేరగాళ్లు

# నెలకు రూ.1,000 కోట్లకుపైనే



స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్-పెట్టుబడులు, డిజిటల్ అరెస్ట్, టాస్క్ పెట్టుబడి.. ఎంచుకున్న విధానం ఏదైనా విదేశీ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో భారతీయులు చిక్కుతున్నారు. తద్వారా ప్రతి నెల సగటున రూ.1,000 కోట్లకుపైగా దోపిడీకి గురవుతున్నారు. భారతీయులను లక్ష్యంగా చేసుకుని అత్యధికంగా ఆగ్నేయాసియా కేంద్రంగా ఈ సైబర్ మోసాలు జరుగుతున్నాయని కేంద్ర హోం శాఖ (ఎంహెచ్ఏ) గుర్తించింది. భారతీయులతో సహా అక్రమ రవాణాకు గురైన వ్యక్తులతో ఈ కేంద్రాల్లో బలవంతంగా మోసాలు చేయిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుండి మే వరకు ఆన్ లైన్ స్కామ్‌ల వల్ల భారతీయులు కోల్పోయిన మొత్తం సుమారు రూ.7,000 కోట్లు. ఇందులో సగానికి పైగా మోసాలకు మయన్మార్, కంబోడియా, వియత్నాం, లావోస్, థాయిలాండ్ నుండి పనిచేస్తున్న నెట్‌వర్క్‌లే కారణమని కేంద్ర హోం శాఖ వెల్లడించింది. ఎంహెచ్ఏ అనుబంధ విభాగమైన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) రూపొందించిన డేటా ప్రకారం.. అధిక భద్రత కలిగిన ప్రదేశాల నుండి సైబర్ నేరగాళ్లు ఈ నేరాలకు పాల్పడుతున్నారు. ఈ నెట్‌వర్క్‌లను చైనీస్ ఆపరేటర్లు నియంత్రిస్తున్నారు.

### బాధితులే ఉద్యోగులు..

విదేశాల్లో ఉద్యోగాల ఆశతో మానవ అక్రమ రవాణాకు గురై.. ఆయా దేశాల కేంద్రాల్లో వీరితో బలవంతంగా పనిచేయిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో కరీంనగర్ జిల్లాతోపాటు పలువురు యువకులు ఉపాధి కోసం థాయ్‌లాండ్ వెళ్లి అక్కడి సైబర్ కేఫ్‌లలో బందీలుగా చిక్కుకున్నారు. దీనిపై వార్తల నేపథ్యంలో స్పందించిన కేంద్రం అక్కడి 539 భారతీయ బందీలను విడిపించి, మార్చి 11న సురక్షితంగా భారత్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఇలా చాలామందిని నిఘా సంస్థలు రక్షించాయి. వీరి సాయంతో ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కంబోడియాలో కనీసం 45, లావోస్‌లో ఐదు, మయన్మార్‌లో ఒక కేంద్రాన్ని గుర్తించాయి. బాధితుల్లో భారతీయులతో పాటు, ఆఫ్రికా, తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా, దక్షిణాసియా, మధ్య ఆసియా, పశ్చిమాసియా దేశాలు, యూరప్/ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా నుండి వచ్చిన వ్యక్తులు కూడా ఉన్నారు. ఆగ్నేయాసియా నుండి పనిచేస్తున్న సైబర్ నేరగాళ్లు ప్రధానంగా మూడు రకాల మోసాలకు పాల్పడుతున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. వీటిలో స్టాక్ ట్రేడింగ్/పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్, టాస్క్ ఆధారిత, పెట్టుబడి ఆధారిత మోసాలు ఉన్నాయి.

### ఘోస్ట్ సిమ్ కార్డులతో..

ప్రభుత్వ అంచనాల ప్రకారం ప్రస్తుత సంవత్సరం మార్చికి ముందు ఆరు నెలల్లో భారతీయులు కనీసం రూ.500 కోట్ల మేర మోసపోయారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖల అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. బ్యాంకింగ్, ఇమిగ్రేషన్, టెలికం రంగాలలో ఉన్న లొసుగులను ప్యానెల్ గుర్తించింది. నకిలీ, దొంగిలించిన గుర్తింపులతో సిమ్‌లను జారీ చేశారనే ఆరోపణలపై వివిధ రాష్ట్రాల్లోని పాయింట్ ఆఫ్ సేల్ ఏజెంట్లపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నకిలీ, ఇతరుల గుర్తింపుతో జారీ అయిన ఈ ఘోస్ట్ సిమ్‌లను పాయింట్ ఆఫ్ సేల్ ఏజెంట్లు సైబర్ నేరస్తులకు విక్రయిస్తున్నారు. మోసపూరితంగా సిమ్ జారీ కావడంతో నేరస్తులను గుర్తించడం కష్టమవుతోంది.

### బాధితులే ఉద్యోగులు..

సైబర్ నేరాల కోసం వ్యక్తులను నియమించుకుంటున్న అనేక మంది ఏజెంట్లను భారత ప్రభుత్వం గుర్తించింది. వీరిలో మహారాష్ట్ర నుంచి 59 అత్యధికంగా మంది ఉన్నారు. తమిళనాడు 51, జమ్మూ కాశ్మీర్ 46, ఉత్తర ప్రదేశ్ 41, ఢిల్లీ నుంచి 38 మంది ఈ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏజెంట్లు లావోస్, మయన్మార్, కంబోడియాలకు ఎక్కువ మందిని నియమించుకుంటున్నారు. 5,000 మందికిపైగా భారతీయులు కంబోడియాలో చిక్కుకున్నట్టు సమాచారం. నేరగాళ్లు వీరిని నిర్బంధించి, బలవంతంగా సైబర్ మోసాలు చేయిస్తున్నారు.

### దేశాలను దాటి..

సైబర్ నేరస్తుల చెర నుంచి రక్షించిన బందీలు, తిరిగి వచ్చిన వ్యక్తుల వాంగ్మూలాలను ప్రభుత్వం నమోదు చేసింది. భారత్ నుంచి కంబోడియాకు బాధితులను తరలిస్తున్న తీరు నిఘా సంస్థల విచారణలో బయటపడింది. తొలుత దుబాయ్.. అక్కడి నుండి చైనా, కంబోడియాకుబీ తమిళనాడు నుండి కంబోడియాబీ మహారాష్ట్ర నుండి థాయిలాండ్, కంబోడియాబీ జైపూర్ నుండి థాయిలాండ్, కంబోడియాబీ జైపూర్ నుండి వియత్నాం.. అక్కడి నుండి బ్యాంకాక్, కంబోడియాకుబీ ఢిల్లీ నుండి బ్యాంకాక్, కంబోడియా, లక్నో నుండి బ్యాంకాక్, కంబోడియాబీ కేరళ నుండి వియత్నాం, కంబోడియాబీ కేరళ నుండి సింగపూర్, కంబోడియాకు తరలిస్తున్నారు. ఇక కోల్‌కతా నుండి వియత్నాం, కంబోడియాకు రోడ్డు మార్గం ద్వారా చేరవేస్తున్నట్లు తేలింది. ఆధునిక మోసాలు..: తప్పుదోవ పట్టించి రహస్య సమాచారాన్ని తెలుసుకోవడం, నకిలీ యాప్‌లు, ఫిషింగ్ హెచ్చరికలు, వంచన వంటి వివిధ పద్ధతులను సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్నారు. కేవైసీ అప్‌డేట్ పేరుతో ఒత్తిడికి గురిచేయడం, లాభదాయక రాబడి పేరుతో వల వేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ కారణంగా 2025లోనే రూ.210 కోట్లకుపైగా నష్టాలు నమోదయ్యాయి. సైబర్ నేరస్తులు గ్రామీణులతోపాటు నగరవాసులనూ లక్ష్యంగా చేసుకుని మరింత ఆధునిక మోసాలకు తెరలేపుతున్నారు. కాల్ 1930..: సైబర్ నేరం మీ దృష్టికి వచ్చినా.. ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అనుమానం వచ్చినా వెంటనే 1930కి కాల్ చేయండి. cybercrime.gov.in వెబ్‌సైట్లో ఫిర్యాదు చేయండి తక్షణ నివారణ చర్యలు తీసుకోకపోతే మొత్తం నష్టాలు వచ్చే ఏడాది కాలంలో రూ.1.2 లక్షల కోట్లకు మించి ఉండవచ్చని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ హెచ్చరించింది.

## సార్వభౌమ దేశానికి హెచ్చరికలు చేసే స్థాయి దానికి లేదు

## ట్రంప్ అండతో నాటో చీఫ్ రుట్టే దుస్సాహసంపై సర్వత్రా విమర్శలు

# నాటోకు ఆ అధికారం ఎక్కడిది?




ప్రతిరోజూ మారుతున్న రాజకీయ, భౌగోళిక పరిస్థితుల్లో ఒకరిపై మరొకరు సవాళ్లు విసురుకోవడం, హెచ్చరికలు చేసుకోవడం ఇప్పుడు సర్వసాధారణమైంది. అయితే ఏకంగా ఒక దేశంపై ఎలాంటి అంతర్జాతీయ అధికారిక అర్హతలు లేని వ్యక్తి సుంకాల సుత్తితో మోదుతానని, ఆర్థిక ఆంక్షలు విధిస్తానని హెచ్చరికలు చేయడం చర్చనీయాంశమైంది. అంతర్జాతీయ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ అన్ని దేశాలతో మైత్రీభావంతో మెలిగే భారత్‌ను నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్(నాటో) సెక్రటరీ జనరల్ హెచ్చరించడం అందరికీ విస్మయం కల్గిస్తోంది. కొన్ని దేశాలకే పరిమితమైన ఒక సైనిక కూటమికి సార్వభౌమ, గణతంత్ర దేశాన్ని హెచ్చరించే దమ్ము ఎక్కడిది? అనే ప్రశ్న ఇప్పుడు అందరి నోటా వినిపిస్తోంది. నాటో సభ్య దేశాలతో భారత దౌత్య సంబంధాలు దెబ్బతినేలా దుస్సాహసానికి తెగించిన నాటో చీఫ్ మార్క్ రుట్టేపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారత వాణిజ్య విధానాలను ప్రశ్నించే అధికారం నాటోకుగానీ, నాటో చీఫ్‌కుగానీ అస్సలు లేదని అంతర్జాతీయ నిపుణులు సైతం బల్లగుద్ది చెబుతున్నారు.

### అంతర్జాతీయ వాణిజ్య సమీక్ష అధికారం నాటోకు లేదు

నాటో అనేది కేవలం ఉత్తర అట్లాంటిక్ ఖండంలోని కొన్ని దేశాల సైనిక కూటమి మాత్రమే. ప్రపంచదేశాలు కుదుర్చుకుని పొరుగు, స్నేహపూర్వక దేశాలతో కుదుర్చుకునే వాణిజ్య ఒప్పందాల్లో నాటోకు ఎలాంటి ప్రమేయం, హక్కులు ఉండవు. సార్వభౌమత్వాన్ని సంతరించుకున్న భారత్ ఏ దేశంతో వాణిజ్యంచేసినా అది పూర్తి ఏకపక్షంగా తీసుకునే నిర్ణయం. ఇందులో జోక్యంచేసుకునే కనీస హక్కు, అర్హత నాటోకు లేదు. నాటో తన పరిధి దాటి ప్రవర్తిస్తోందని అంతర్జాతీయ వాణిజ్యరంగ నిపుణులు వ్యాఖ్యానించారు. అమెరికా విదేశాంగ విధానాలకు నాటో తలొగ్గిందనేది బహిరంగ రహస్యం. మరోవైపు చైనా, భారత్ సారథ్యంలో మరింత పటిష్టమవుతున్న బ్రిక్స్ కూటమి ఇప్పుడు అంతర్జాతీయ మారకమైన డాలర్ ఆధిపత్యానికి గండికొట్టి ప్రత్యామ్నాయ కరెన్సీని ముందుకు తేవొచ్చనే భయాందోళనలు అమెరికాను వెంటాడుతున్నాయి. అందుకే నాటోతో ఇలా అమెరికా పరోక్ష హెచ్చరికలు చేయిస్తోందని భావిస్తున్నారు. అంతర్జాతీయ వాణిజ్య విభేదాలు తలెత్తితే పరిష్కరించేందుకు ప్రపంచ వాణిజ్యసంస్థ(డబ్ల్యూటీఓ) ఉండనే ఉంది. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ విధుల్లోకి నాటో ఎందుకు తలదూర్చుతోందన్న విమర్శలు మొదలయ్యాయి.

### భారత్‌కు శాంతి సందేశాలు అక్కర్లేదు

వేల సంవత్సరాల చరిత్రలో ఏనాడూ తనంతట తానుగా ఏ దేశం మీదా దండయాత్రకు దిగని దేశంగా భారత్ ఘనత సాధించింది. గతేడాది ఆగస్టులో నాటి అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో మాట్లాడిన మరుసటి రోజే పుతిన్‌తో మోదీ మాట్లాడి శాంతి ఒప్పందం చేసుకోవాలని సూచించిన విషయం తెల్సిందే. శాంతికాముక దేశంగా పేరొందిన భారత్‌కు ఉక్రెయిన్-రష్యా యుద్ధం విషయంలో శాంతి ప్రబోధాలు నాటో వంటి సైనికకూటమి నుంచి వినాల్సిన అవసరం లేదని అంతర్జాతీయ దౌత్యరంగ నిపుణులు చెప్పారు.

### భారత ఇంధన విధానాలు సర్వస్వతంత్రం

ఏ దేశమైనా తమ ఇంధన అవసరాలకు తగ్గట్లు విదేశాంగ విధానాలను అవలంభిస్తుంది. భారత్ సైతం అదే పంథాను కొనసాగిస్తోంది. ఫలానా దేశం(రష్యా) నుంచి మీరు ముడిచమురు, సహజవాయువు కొనడానికి వీల్లేదనే హక్కు నాటోకు లేదు. అందులోనూ వలసరాజ్యంగా కాకుండా పూర్తి సార్వభౌమత్వం ఉన్న భారత్‌ను ఒక సైనికకూటమి ఎలా ఇలాంటి ఆర్థికపర సూచనలు చేస్తుందన్న ప్రశ్నకు నాటో సభ్య దేశాల నుంచి సమాధానం లేదు. పునర్వినియోగ ఇంధన వనరులతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి ఆత్మనిర్భరత దిశగా వెళ్తున్న భారత్ మరోవైపు భిన్న దేశాల నుంచి ముడిచమురు, సహజవాయువులను దిగుమతిచేసుకుంటోంది. రష్యా, అమెరికా మొదలు పశ్చిమాసియా, ఆఫ్రికా దాకా వేర్వేరు ఖండాల్లోని దేశాల నుంచి దిగుమతిచేసుకుంటోంది. భారత ఇంధన భద్రత విషయంలో వేలుపెట్టే అధికారం ఏ దేశానికీ లేదు. అలాంటప్పుడు కేవలం ఒక కూటమికి ఆ అధికారం ఎక్కడిది? అని పలువురు నిపుణులు సైతం విస్మయం వ్యక్తంచేశారు. భారత్ గనక నాటో హెచ్చరికలను సీరియస్‌గా తీసుకుంటే నాటోసభ్యదేశాలతో, ముఖ్యంగా అమెరికాతో దౌత్యబంధానికి స్వల్ప బీటలుపడే అవకాశం ఉంది.

### సైనిక కూటమికి వాణిజ్యంతో పనేంటి?

ఇరుదేశాల దౌత్య సంబంధాల్లో వేలుపెట్టి, బలవంతపు ఆదేశాలు జారీ చేసే హక్కు నాటోకు లేదు. తమ దేశాల రక్షణే లక్ష్యంగా ఏర్పడిన ఒక కూటమి(నాటో) ఇప్పుడు విదేశాల పరస్పర వాణిజ్య సంబంధాల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎందుకొచ్చిందన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అమెరికా స్వప్రయోజనాలు కాపాడే డమ్మీ వాణిజ్య విభాగం స్థాయికి నాటో పడిపోయిందని విమర్శలు పెరిగాయి.

# ఘనంగా వెంకటగిరి ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు




నెల్లూరు జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్): వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ జన్మదిన వేడుకల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మరియు వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు జెన్నీ రమణయ్య, పాల్గొన్నారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కి శాలువా కప్పి బొకే ఇచ్చారు అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.జెన్నీ రమణయ్య, మాట్లాడుతూ మూడుసార్లు వెంకటగిరి నియోజకవర్గానికి శాసన సభ్యులుగా ఎన్నికై ప్రజల అభిమానాన్ని పొందారని భవిష్యత్తులో చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో వెంకటగిరి నియోజకవర్గంలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తారని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ కి పోలేరమ్మ తో పాటు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాపట్లలో ఎంపి కృష్ణ ప్రసాద్ ని కలిసిన సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర



బల్లికురవ, (శుభోదయం న్యూస్): మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎంపీతో నరేంద్ర మాట్లాడుతూ పొగాకు రైతుల్ని ఎక్కువ పాయింట్లు పెట్టి రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి రైతు దగ్గర నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని ఎంపీని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు యువత అధ్యక్షులు అమరనేని వినోద్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అరుదైన బి నెగిటివ్ రక్తాన్ని అందించిన లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 18 (శుభోదయం న్యూస్): అరుదైన బి నెగిటివ్ రక్తాన్ని లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ మూడేళ్ల బాలుడుకు అందించింది గురువారం పిఎస్ ఆసుపత్రిలో బాలుడు ఉండగా రక్తదాత నరేష్ ను వ్యవస్థాపకుడు రంజాన్ సంప్రదించగా అతని గోపి బ్లడ్ బ్యాంక్ వచ్చి రక్తాన్ని అందించారు దీంతో రక్తదాతకు రంజాన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే కందికుంటను కలిసిన మండల నాయకులు



పెద్ద కడపల వారి సొసైటీ నూతన సింగల్ విండ్ అధ్యక్షుడు బడా రాజారెడ్డి డైరెక్టర్లు ఉత్తన్న నాయక్, లక్ష్మన్న మరియు మండల నాయకులు రాజారెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,కదిరి నియోజక శాసన సభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ అన్న కు తనకల్లు మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ నాకిచ్చిన బాధ్యతలను సక్రంగా నిర్వహిస్తూ సొసైటీని బలోపేతం చేస్తానని వారన్నారు తర్వాత రాజా రెడ్డి గారిని కమిటీ సభ్యులు హస్పటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం కోటిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్ మాజీ సర్పంచ్ గోవిందు క్లస్టర్ ఇంచార్జ్ పిజి మల్లికార్జున రమణయ్య మల్లెపూల రవి శ్రీధర్ రెడ్డి పనికి రెడ్డి ప్రతాపరెడ్డి బ్రహ్మానంద రెడ్డి షాకి సెంటర్ నరసింహులు హరినాయక్ శ్రీరాములు నాయక్ మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి వాల్మీకి అశోక్ నాగరాజు నాగభూషణం రమణ శివరాం ఆనంద్ మౌల రమణ రెడ్డి వెంకటరమణ ఇస్మాయిల్ లోకేశ్వర్ రెడ్డి నారాయణస్వామి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణతో గొడవ పడే అవసరం లేదు..

**ఏపీ సీఎం కీలక వ్యాఖ్యలు!**




**అమరావతి,:** తెలంగాణ రాష్ట్రంతో గొడవ పడే అవసరం లేదని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అలాగే, హైదరాబాద్ ను అభివృద్ధి చేసింది నేనే.. అమరావతిని కూడా హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాది అన్నారు. ఇక, గోదావరి నీళ్లు వాళ్ళు వాడుకుంటారు, మనం వాడుకుంటాం.. ప్రధాని మోడీ కూడా నదుల అనుసంధానం చేయాలనుకుంటున్నారు అని గుర్తు చేశారు. వేదవతి ప్రాజెక్టు పూర్తి చేస్తాం.. హంద్రీనీవా నీరు చిత్తూరు వరకు వెళ్ళాలి.. ఇపుడు కుప్పం వరకు వెళ్తాయి.. వచ్చే ఏడాది చిత్తూరు వరకు తీసుకువెళ్తామన్నారు. 2021లో పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు అని సీఎం చంద్రబాబు ఆరోపించారు. ఇక, ప్రజల ఆలోచనలు, కోరికలు ఎక్కువగా ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. గల్లా పెట్టె ఖాళీగా ఉంది.. ఇవన్నీ చేయడానికి సమయం కావాలి.. మళ్లీ భూతం వస్తే ఎలా అని భయపడుతున్నారు.. భూతాన్ని భూస్థాపితం చేసే బాధ్యత నాది.. కులం కూడు పెడుతుందా.. మతం ఒక విశ్వాసం అని చెప్పుకొచ్చారు. హిందువులు మల్లికార్జున స్వామిని, ముస్లింలు ఖురాన్, క్రైస్థవులు యేసును ప్రార్థిస్తారు అని పేర్కొన్నారు. కొంతమంది రాక్షసులు నా యజ్ఞాన్ని భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని మండిపడ్డారు. రాష్ట్రం అభివృద్ధి కోసం నేను ఒక్కడే పరిగెత్తితే లాభం లేదు.. మా నాయకులను కూడా పరిగెత్తిస్తున్నాను.. రాయలసీమను కొందరు కేవలం ఓట్ల కోసం వాడుకున్నారు.. ఒక నాయకునికి రాయలసీమ అంటే రక్తం, రాజకీయం.. మరి నాకు రాయలసీమ అంటే నీళ్లు, మీ భవిష్యత్తు అని చంద్రబాబు వెల్లడించారు. అలాగే, రైతులకు శుభవార్త.. కేంద్రం రైతు భరోసా ఇచ్చిన రోజునే మనవాటా అదే రోజున వేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆగస్టు నాటికి అందరు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం.. ఆగస్టు 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం.. సెల్ ఫోన్ ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో పాటు ఆగస్టు 20లోగా స్కూళ్లకు 16, 500 టీచర్లను పంపే బాధ్యత నాది.. గతంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు అని చంద్రబాబు నాయుడు తెలియజేశారు.

# చంద్రబాబు చేసిన అభివృద్ధిలో ఒక శాతం కూడా జగన్ చేయలేదు



**అమరావతి,:** పలేగాళ్ల రాజ్యం గురించి విన్నాం.. కప్పం గట్టమని పొలంలో పంటలు కోసుకుపోయారు.. పాలేగాళ్ల వంశానికి చెందినవాడు జగన్ అని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. పాలేగాళ్ల రాజ్యం తిరిగి తీసుకురావాలని జగన్ చూస్తున్నారు.. చంద్రబాబు 100 రోజుల్లో 6 పంపుల నుంచి 12 పంపుల ద్వారా నీరు విడిచే విధంగా పనులు చేశారు.. చంద్రబాబు ఎగిరిపోతాడు అని అంటున్నారు.. చంద్రబాబు ఎదిగిపోతున్న నాయకుడు, జగన్ దిగజారి పోతున్న నాయకుడు అని ఫైర్ అయ్యారు. రప్పా రప్పా నరుకుతానంటే పాలేగాళ్ల సంస్కృతి కనిపిస్తుందన్నారు. జగన్ హయాంలో గంపెడు మట్టి తీయలేదు.. రాయలసీమకు జగన్ ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువ గట్టుపై చర్చకు సిద్ధమా అని మంత్రి పయ్యావుల అడిగారు. ఇక, 2019లో ఫినిష్ చేస్తానని అన్నారు.. టీడీపీలో ప్లేయర్ ఒక్కరే అని మంత్రి కేశవ్ పేర్కొన్నారు. కోడికత్తి, గులకరాయి నాటకాలు చేసే నాయకుడు చంద్రబాబు కాదు అని ఎద్దేవా చేశారు. 27 క్లేమోర్మైన్ల పోలినా బేధారకుండా లేచి నిలబడి చొక్కా సర్దుకొని నడిచి వెళ్లిపోయిన నాయకుడు చంద్రబాబు.. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు రాయలసీమకు ఉపయోగం లేదని జగన్ అన్నారు.. రాయలసీమ ద్రోహిగా జగన్ మిగిలిపోతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేసిన అభివృద్ధిలో ఒకశాతం కూడా జగన్ చేయలేదని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు.

## ఢిల్లీకి వెళ్లకుండా.. ఫామ్ హౌస్‌కి వెళ్ళాలా..? సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్



**హైదరాబాద్, :** ఢిల్లీ పర్యటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు. "కేటీఆర్ సవాలు విసురుతున్నారు. డ్రగ్స్ విషయంలో టెస్టులకు రమ్మంటే నేను, విశ్వేశ్వర్ రెడ్డిలం గన్ పార్క్ కి వెళ్ళాం. కేటీఆర్ రాలేదు.. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. నేను ప్రతిపక్ష నేతతోనే మాట్లాడతాను. దుబాయిలో కేటీఆర్ మిత్రుడు కేదార్ డ్రగ్స్ తీసుకొని చనిపోయారు. ఆ కేసులో దుబాయ్ నుంచి రిపోర్ట్స్ తీసుకుని, ఇక్కడ విచారణ చేస్తాం. కేటీఆర్ బామ్మర్ది కేదార్లు కలిసి డ్రగ్స్ వ్యాపారం చేశారు. కేటీఆర్ చుట్టూ ఉన్నవాళ్లు డ్రగ్స్ తీసుకునే వాళ్లే.. నేను తెరిచిన పుస్తకం. నేను టెస్ట్‌లకు రెడీ. కోర్టుకు వెళ్లి కేటీఆర్ స్టే తెచ్చుకున్నారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదు." అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండల కేంద్రానికి చెందిన కిషోర్ రెడ్డి బైక్ పై వస్తుండగా జింక అడ్డం దూరి బైక్ అదుపుతప్పి తీవ్రంగా గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వందేమాతరం టీం సభ్యులు ఉచిత అంబులెన్స్ లో తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఆపద సమయాలలో ఆదుకుంటున్న వందేమాతరం టీం సభ్యులను మండల ప్రజలు అభినందించారు.

# ధరణిని దాటి శుక్రుడిని చూసి..

- చెప్పిన పనితోపాటు చెప్పని పనినీ భేషుగ్గా చేసిన జపనీస్ శాటిలైట్లు
- శుక్రుని మేఘావృత విశేషాలను వెల్లడించిన హిమవరీ ఉపగ్రహాలు

అప్పగించిన పనిచేయకుండా ఆవారాగా తిరిగితే ఎవరైనా తిడతారు. కానీ చెప్పిన పని చేస్తూనే మరో కొత్త విషయాన్ని కనిపెట్టినందుకు ప్రశంసలను అందుకున్నాయి రెండు జపాన్ ఉపగ్రహాలు. భూవాతావరణ విశేషాలను రాబట్టేందుకు ప్రయోగించిన హిమవరీ-8, హిమవరి-9 కృత్రిమ ఉపగ్రహాలు చివరకు శుక్ర గ్రహ మేఘావృత ఉష్ణోగ్రతల్లో వైరుధ్యాలను వెల్లడించి ఇప్పుడు శెభాష్ అనిపించుకున్నాయి. శుక్రగ్రహం మీది వాతావరణ తరంగాల్లో మార్పులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఇవి సేకరించాయి.

### దశాబ్దకాల డేటా..

బిర్లాటెంపుల్ ముందు ఒక పేద్ద కుటుంబం ఒకరి తర్వాత ఒకరు ఫొటోలు దిగుతుందనుకుందాం. అప్పుడు సమీపంలో గుర్తు తెలియని పిల్లాడు ఉంటే అతను ఈ ఫొటోలన్నింటిలోనూ పడతాడు. అతని హావభావాలన్నీ స్పష్టంగా తెలుస్తాయి. అచ్చం అలాగే భూ స్థిర కక్ష్యలో తిరుగుతూ ప్రతి 10 నిమిషాలకు ఒకసారి భూ వాతావరణ ఫొటోలు తీసేందుకు జపాన్ హిమవరి-8 ఉపగ్రహాన్ని 2014లో, హిమవరి-9 అనే ఉపగ్రహాన్ని 2016లో నింగిలోకి పంపింది. ఇవి 2015 నుంచి ఇప్పటిదాకా వేలాది ఫొటోలను తీశాయి. అయితే వీటిని గమనించగా అన్ని ఫొటోల్లోనూ ఒక మూలగా శుక్రుడు సైతం కనిపించాడు.



దీంతో ఈ పదేళ్లకాలంలో శుక్రుని వాతావరణ మార్పుల వివరాలను సేకరించేందుకు సువర్ణావకాశం లభించింది. ఇది సువర్ణావకాశం ఎందుకంటే భూమి నుంచి టెలిస్కోప్ ద్వారా శుక్రుడిని గమనించాలంటే భూవాతావరణం అంతగా అనుకూలించదు. పైగా అదే సమయంలో సూర్యుడి దేదీప్యమానమైన కాంతి ప్రభావం శుక్రునిపై ఉంటుంది. దాంతో భూమి నుంచి శుక్రుడిని గమనించడం కష్టం. ఇప్పటికే శుక్రుడి సంబంధింత వర్ణ తరంగదైర్ఘ్య సమాచారం సైతం పెద్దగా ఉపయోగపడలేదు. ఈ నేపథ్యంలో అనుకోకుండా రెండు వాతావరణ ఉపగ్రహాల డేటాలో చిక్కిన శుక్రుని వివరాలు ఇప్పుడు ఆ గ్రహ వాతావరణంపై పరిశోధనకు అక్కరకొస్తున్నాయి.

### సల్ఫ్యూరిక్ యాసిడ్ మేఘాలు

శుక్రునిపై మందపాటి కార్బన్‌డయాక్సైడ్ వాతావరణం పరుచుకుని ఉంటుంది. పైగా ఆకాశం సల్ఫ్యూరిక్ యాసిడ్ మేఘాలలతో కప్పబడి ఉంటుంది. గత పదేళ్లుగా హిమవరి 8, 9 ఉపగ్రహాలు పంపిన సమాచారాన్ని యూనివర్సిటీ ఆఫ్ టోక్యో పరిశోధకులు విశ్లేంచారు. మల్టీస్పెక్ట్రల్ హిమవరి ఇమేజర్స్ సాయంతో రోజువారీగా, సంవత్సరాలవారీగా వాతావరణ మార్పులను సరిపోల్చిచూశారు. "గతంలో ఏ ఉపగ్రహాన్ని ఇలా పదేళ్లపాటు నిరాటంకంగా పరిశీలించలేదు. భూమి కోసం ఉద్దేశించిన ఉపగ్రహాలు అనుకోకుండా ఇలా శుక్రుని డేటాను ఒడిసిపట్టాయి. శుక్రుని వాతావరణంలో సూర్యకాంతి పరావర్తనం, గాలి వేగం, ఉష్ణోగ్రతల్లో మార్పుల వివరాలు తెల్సుకునేందుక ఈ డేటా ఎంతగానో ఉపయోగపడుతోంది. ఉష్ణ తరంగాల్లో మార్పులనూ తెల్సుకోవచ్చు"అని పరిశోధనలో కీలక రచయిత అయిన గక నిషయమ చెప్పారు. "విభిన్న తరంగదైర్ఘ్యాలతో విస్తరించే పరారుణ కాంతిని ఒడిసిపట్టేందుకు హిమవరి శాటిలైట్లలోని సెన్సార్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. మరో నాలుగేళ్లపాటు ఇవి సేవలందిస్తాయి. 2030దాకా ఏ దేశం కూడా శుక్రుని వాతావరణ పరిశోధన కోసం ప్రత్యేక ప్రాజెక్ట్‌చేపట్లేదు. ఈ నేపథ్యంలో హిమవరి శాటిలైట్ల తదుపరి డేటా సైతం కీలకంగా మారనుంది"అని నిషయమ చెప్పారు. పరిశోధకులు 437 భిన్న వాతావరణ పరిస్థితుల్లో శుక్రునిపై మేఘాల పరిస్థితిని విశ్లేషిస్తున్నారు. శుక్రుడు, భూమి వేర్వేరు కోణాల్లో సమీపానికి వచ్చినప్పుడు శుక్రుని వాతావరణంలో జరిగే మార్పులను తెల్సుకునేందుకు ఇప్పుడు అవకాశం చిక్కింది. హిమవరి అంటే జపాన్ భాషలో పొద్దుతిరుగుడు పువ్వు అని అర్థం. నిరంతరంగా భూమిని పరిశీలిస్తూ భూ స్థిర కక్ష్యలో తిరుగుతాయని, అందుకు గుర్తుగా ఈ పేరు ఎంపికచేసినట్లు ఆనాడు జపాన్ ప్రకటించింది.

# ఈ అరకొర నివేదిక దేనికి?!



ఒక పెను విషాదంపై జరిగే దర్యాప్తు ఎంతో బాధ్యతాయుతంగా వుండాలి. ఆ ఉదంతంలో అసలు జరిగిందేమిటో చెప్పే ప్రయత్నం చేసినప్పుడు అస్పష్టతకు తావీయకూడదు. ప్రాథమిక దర్యాప్తుకైనా, పూర్తిస్థాయి దర్యాప్తుకైనా ఇదే వర్తిస్తుంది. కానీ గత నెల 12న గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం విషయమై శుక్రవారం అర్ధరాత్రి వెలువరించిన ప్రాథమిక దర్యాప్తు ఆ నియమాలను ఉల్లంఘించింది. బాధిత కుటుంబాల్లో అయోమయాన్ని మరింత పెంచింది. ఆ ప్రమాదం వైమానిక ప్రమాదాల చరిత్రలో పెద్దది. ఆ విషాద ఘటన సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులుండగా, ఒకరు క్షేమంగా బయటపడ్డారు. భవంతిపై కూలినందువల్ల అక్కడున్న 19 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానంలో ఇంధనాన్ని నియంత్రించే స్విచ్‌లు రెండూ ఆపివేసి వుండటం వల్లనే ప్రమాదం జరిగివుండొచ్చని దర్యాప్తు చేస్తున్న విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదిక భావించింది. ఇది కేవలం ప్రాథమిక నివేదికే గనుక వెంటనే నిర్ణయానికి రావటం తగదని కేంద్ర వైమానిక మంత్రిత్వ శాఖ అంటున్నది. మంచిదే. అటువంటప్పుడు ఏఏఐబీ నివేదిక స్విచ్‌ల విషయంలో మరింత సమాచారం అందాకే వాటిని ప్రస్తావించి వుండాల్సింది. పైలెట్ల సంఘం కూడా నివేదికను తప్పుబడు తోంది. పైలెట్ల తప్పిదమే కారణమని అర్థం వచ్చేలా నివేదిక వుండటం సరికాదని విమర్శిస్తున్నారు. దర్యాప్తులో తమ ప్రతినిధికి ఇప్పటికైనా చోటీయాలని వారు అంటున్నారు. ఈ అయోమయం ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో వున్న బాధిత కుటుంబాలను మరింత నొప్పించదా? అంతర్జాతీయ వైమానిక నిబంధనల ప్రకారం ప్రమాదం జరిగిన ఏడాదిలోగా తుది నివేదిక రావాలి. ఈలోగా విడుదల చేసే ప్రాథమిక నివేదిక పైలెట్లను తప్పుబట్టే విధంగా వుండటం, ఆ తర్వాత దాన్ని ప్రామాణికంగా తీసుకోవాల్సిన అవసరం లేదనటం న్యాయమేనా? ఘటనా స్థలంలో దొరికిన స్విచ్‌లున్న పరికరంలో అవి రెండూ 'ఆన్' చేసివున్నాయి. కానీ కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో ఒక పైలెట్ మరొకరితో 'ఇంధనం ఎందుకు నిలిపివేశావ్' అని అడగటం, అందుకు రెండో పైలెట్ 'నేనలా చేయలేదే...' అంటూ జవాబివ్వటం వినబడటాన్నిబట్టి స్విచ్‌లు ఆపివేసి వున్నట్టు దర్యాప్తు బృందం నిర్ధారణకొచ్చింది. కానీ రెండో పైలెట్ ఆ వెంటనే వాటిని సరిచేసి వుండొచ్చని, అందుకే అవి సక్రమంగా వున్న స్థితిలో లభించాయని నివేదిక అంటున్నది. ఈ సంభాషణల్లో అడిగిన వారెవరో, జవాబిచ్చిన వారెవరో దర్యాప్తు చేసినవారు గుర్తించారా? గుర్తించి వుంటే ఆ సంగతి వెల్లడించటానికి వారికున్న అభ్యంతరమేమిటి? ఒకవేళ అలాంటి అభ్యంతరం వున్నప్పుడు అసలు ఆ సంభాషణను బయటపెట్టడం దేనికి? విమానంలోని యాంత్రిక వ్యవస్థలు సంక్లిష్టమైనవి. విమాన గమనంలో మనుషుల జోక్యం దాదాపు అవసరం లేని 'ఫ్లై బై వైర్' వ్యవస్థ అందుబాటులోకొచ్చి దశాబ్దాలవుతోంది. ముఖ్యంగా విమానం టేకాఫ్ సమయంలోనూ, దిగే సమయంలోనూ ఆ వ్యవస్థ పూర్తిగా తనకు తానే అన్నిటినీ సరిచేసుకుంటుంది. పైకెగిరినప్పుడూ, కిందకు దిగినప్పుడూ అవసరమైన ఇంధనం సరఫరా అయ్యేలా చూసుకుంటుంది. ఇవి విఫలమైన పక్షంలో పైలెట్ అవసరమైన మార్పులు చేసుకోవ డానికే స్విచ్‌లుంటాయి. రెండు స్విచ్‌లకూ రెండువైపులా రింగ్‌లుంటాయి. వాటికి ప్రత్యేక లాకింగ్ వ్యవస్థ వుంటుంది. మనిషి ప్రత్యేకించి వాటిని స్విచాన్ చేయటానికైనా, స్విచాఫ్ చేయటానికైనా ముందు ఆ లాకింగ్‌ను తెరవక తప్పదు. రెండు స్విచ్‌లూ ఆగిపోవటానికి మధ్య సెకను వ్యవధి వుందని తేల్చారు. పైగా పైకెగురుతున్న సమయంలో ఎక్కువ ఇంధనం సరఫరా కావాల్సి వుండగా దాన్ని కావాలని ఏ పైలెట్ కూడా స్విచాఫ్ చేయడు. దానిపై దర్యాప్తు బృందం ఏ నిర్ధారణకూ రాలేదు. పైలెట్లుగా వ్యవహరించినవారి చరిత్ర చూసినా ఉద్దేశపూర్వకంగా ఆపివుంటారని ఊహించటం అసాధ్యం. ప్రధాన పైలెట్ సుమీత్ సభర్వాల్‌కు బోయింగ్ 787ను 8,600 గంటలు నడిపిన సర్వీస్ (మొత్తంగా 15,638 గంటల సర్వీస్) వుండగా, కో పైలెట్ క్లైవ్ కుందేర్‌కు బోయింగ్‌పై 1,100 గంటల అనుభవం, మొత్తంగా 3,403 గంటల అనుభవం వుంది. ఇద్దరూ ఈ విమానం నడపటానికి ముందు తగినంత విశ్రాంతి తీసుకున్నవారే. ప్రధాన పైలెట్ పర్యవేక్షణలో కో పైలెట్ ఇష్టానుసారం చేయటం సాధ్యపడదు. ఒకవేళ ఆ ప్రయత్నం జరిగివుంటే వాగ్వాదం చోటుచేసు కునేది. అది రికార్డయ్యేది. పూర్తి స్థాయి పారదర్శకతకు దర్యాప్తు సంస్థ ఎందుకు వెనకాడుతోంది? ఇద్దరి మధ్య జరిగిన సంభాషణను కేవలం ఒక ప్రశ్న, జవాబు స్థాయికి కుదించటంలోని మర్మమేమిటి? అటు తర్వాత లేదా అంతకుముందు వారేం మాట్లాడుకున్నారు? ఇది చెప్పకపోతే పైలెట్లలో ఒకరు ఆత్మాహుతికి పాల్పడ్డారా అనే సంశయం బయల్దేరుతుంది. ఎయిర్‌లైన్స్ రేటింగ్స్ వెబ్‌సైట్ ప్రధాన సంపాదకుడు జెఫ్రీ థామస్ అడుగుతున్నది ఇదే. దర్యాప్తు ఫలితాల గురించి అంతర్జాతీయంగా అనేకులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే ఈ రకం విమానాలను బ్రిటిష్ ఎయిర్‌వేస్ సంస్థ, వర్జిన్ అట్లాంటిక్ సంస్థ ప్రధానంగా వినియోగిస్తున్నాయి. ప్రాథమిక నివేదిక విడుదల చేయటం స్వాగతించదగిందే. కానీ ఇప్పటికే వున్న సంశయాలను మరింత పెంచేలా, అస్పష్టత అలుముకునేలా అది వుండటం సరికాదు. పైలెట్ల మధ్య జరిగిన సంభాషణ పూర్తి పాఠం విడుదల చేస్తే అటు పైలెట్‌ల సంఘం అభ్యంతరాలతోపాటు, ఇటు బాధిత కుటుంబాల సంశయాలు కూడా సమసిపోతాయి.

# ఇకనైనా చైనా మారేనా?



గల్వాన్ లోయలో భారత, చైనాల మధ్య ఘర్షణలు జరిగిన అయిదేళ్లకు మన విదేశాంగ మంత్రి జైశంకర్ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) విదేశాంగ మంత్రుల సదస్సుకు హాజరైన సందర్భంగా ఆయన మంగళవారం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను ఇతర దేశాల విదేశాంగమంత్రులతోపాటు కలవటమేకాక, చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో ముందు రోజు భేటీ అయ్యారు. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో కూడా విడిగా భేటీ అయ్యారు. ఇరుగుపొరుగన్నాక సమస్యలు రావటం సహజం. అందునా చైనా వంటి దేశం పొరుగున వుంటే ఇవి మరింత క్లిష్టం కావటం, అవి ఘర్షణలుగా రూపాంతరం చెందటంలో ఆశ్చర్యం లేదు. సరిహద్దుల్లో ఎవరి భూభాగం ఎంతవరకూ వుందన్న అంశంలో మాత్రమే కాదు... పాకిస్తాన్‌తో మనకు సమస్య తలెత్తినప్పుడల్లా ఆ దేశాన్ని నెత్తిన పెట్టుకోవటం చైనాకు అలవాటైంది. ఉగ్రవాద దాడులకు కారణమైన సంస్థల్ని, ఉగ్రవాదుల్ని నిషేధ జాబితాలో చేర్చాలని భద్రతా మండలిలో కోరినప్పుడల్లా చైనా మోకాలడ్డుతోంది. ఇలాంటి సమస్యలెన్ని వున్నా సామర స్య వాతావరణంలో చర్చించుకుని పరిష్కరించుకోవటమే విజ్ఞత. అందుకే అయిదేళ్ల జాప్యం తర్వాతైనా ఈ పరిణామం చోటుచేసుకోవటం హర్షించదగ్గది. నిరుడు అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కలుసుకున్నారు. ఉభయ దేశాల సంబంధాలనూ మళ్లీ పూర్వ స్థితికి తీసుకెళ్లాలని ఆ సమావేశంలో నిర్ణయించు కున్నారు. అటు తర్వాత మధ్య మధ్యలో చైనా వ్యవహార శైలివల్ల ఇబ్బందులేర్పడినా ఇరు దేశాల మధ్య సంబంధాలూ ఎంతో కొంత మెరుగయ్యాయని చెప్పాలి. సరిహద్దుల్లోని డెమ్‌చోక్,డెప్సాంగ్ ప్రాంతాల్లో సైన్యాలను వెనక్కి పిలవాలని ఇరు దేశాలూ నిరుడు అక్టోబర్‌లో నిర్ణయించ టంతో పరిస్థితుల్లో గణనీయంగా మార్పు వచ్చింది. కానీ మొన్న ఏప్రిల్‌లో హఠాత్తుగా విద్యుత్ వాహనాల తయారీలో, ఏఐ సహా అధునాతన సాంకేతికతల్లో తోడ్పడే అత్యంత కీలక ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) ఒడంబడిక ప్రకారం ఇది సరైంది కాదని మన దేశం చెబుతూ వచ్చింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటానికి కూడా ఇలాంటి ఆంక్షలు ప్రతిబంధ కమవుతాయి. ఈ సంబంధాలు మెరుగుపడటం, అభివృద్ధి చెందటం అంత సులభంగా సాధ్య పడలేదని, జాగ్రత్తగా వ్యవహరించి దీన్ని సుస్థిరపరుచుకోవాల్సిన అవసరం వున్నదని చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్ అన్నట్టు అక్కడి మీడియా తెలిపింది. ఈ విషయంలో చైనా నిజంగా చిత్తశుద్ధి ప్రదర్శిస్తే, కీలక ఖనిజాల ఎగుమతులపై వున్న నిషేధాన్ని తొలగిస్తే ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయి. ప్రపంచంలో రెండూ అతి పెద్ద మార్కెట్లు. కానీ వృథా వివాదాల కారణంగా వాటిని వినియోగించుకోలేని నిస్సహాయత రెండు దేశాలనూ ఆవరిస్తోంది. ఈ ఏడాది చివరిలో ఎస్‌సీఓ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు చైనాలో జరగబోతోంది. దానికి ప్రధాని నరేంద్ర మోదీ వెళ్తున్నారు. కనుక ఈలోగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంచు కోవటానికి కృషి చేయాల్సి వుంది. కశ్మీర్‌లోని పెహల్గాంలో పాకిస్తాన్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు దాడిచేయటం, అనంతరం 'ఆపరేషన్ సిందూర్'తో మన దేశం గట్టిగా జవాబీయటం వంటి పరిణామాల్లో చైనా, పాకిస్తాన్ వైపే నిలబడింది. ఇక దలైలామా వారసుడి నిర్ణయం తమ అంతర్గత వ్యవహారమంటూ చైనా వాదిస్తోంది. గత నెలలో బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లతో కలిసి చైనా త్రైపాక్షిక సమావేశం నిర్వహించటాన్ని కూడా సాధారణ విషయంగా పరిగణించటానికి వీల్లేదు. ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యతేమీ లేదని బంగ్లాదేశ్ చెప్పినా, పాకిస్తాన్ మాత్రం భవిష్యత్తు త్రైపాక్షిక సమావేశాలకు ఇది ఆరంభమని ప్రకటించింది. ఇదిగాక అమెరికాలో ట్రంప్ ఆగమనం తర్వాత ఆ దేశం బంగ్లాదేశ్ వ్యవహారాల్లో ఏ పాత్ర పోషిస్తుందనేది ఇంకా అస్పష్టంగా వుంది. చైనాకు వ్యతిరేకంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మనతో కలిసి కూటమి కట్టిన అమెరికా, దానిపై కూడా తన వైఖరేమిటని చెప్పటం లేదు. తన మనసులోని మాట చెప్పకుండా ఈ మధ్య జపాన్, ఆస్ట్రేలియాలతో జరిపిన సమావేశంలో తైవాన్ విషయంలో చైనా దూకుడు నిర్ణయం తీసుకుంటే మీ చర్యలెలావుంటాయంటూ ట్రంప్ ఆరా తీశారు. అమెరికా ఏం చేస్తుందో, ఏ విషయంలో ఎలా వ్యవహరిస్తుందో తెలియకుండా హామీ ఇవ్వటానికి రెండు దేశాలూ నిరాకరించాయి. ఆస్ట్రేలియా అయితే నేరుగానే అది తన సమస్య కాదన్నట్టు మాట్లాడింది. కనుక స్వీయ ప్రయోజనాల రీత్యా చైనా విషయంలో మనం కూడా ఆచితూచి అడుగేయక తప్పదు. అయితే మన భద్రత విషయంలో రాజీ పడాల్సిన పనిలేదు. ఎస్‌సీఓలో మంగళవారం మాట్లాడిన జైశంకర్ నిర్మొహమాటంగానే మన వైఖరేమిటో చెప్పారు. ఉగ్రవాదం, వేర్పాటు వాదం, తీవ్రవాదం అనే మూడు దుష్టశక్తులతో పోరాడాల్సి వుంటుందని ఆయన ప్రకటించారు. పెహల్గాం దాడి జమ్మూ కశ్మీర్ పర్యాటకాన్ని దెబ్బతీసేందుకు జరిగిన కుట్రని చెప్పటంతోపాటు ఎస్‌సీఓ తన ప్రకటిత లక్ష్యాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్‌సీఓకు నేతృత్వం వహిస్తూ దాని లక్ష్యాలకు భిన్నంగా పాకిస్తాన్‌కు మద్దతీయటం సరికాదని చైనా గుర్తించక తప్పదు. స్నేహ సంబంధాలుంటే వాటిని పెంపొందించుకోవటానికి ఇతరేతర మార్గాలున్నాయి. అంతేతప్ప పాక్ తప్పులన్నిటినీ భుజాన మోసుకెళ్లటం తన ఎదుగుదలకు కూడా చేటు తెస్తుందని చైనా గుర్తించాలి.


# నటవారసులు ఈసారైనా గట్టెక్కుతారా?



స్టార్ కిడ్స్ ఇప్పుడు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సినీపరిశ్రమల్లో మారిన పరిస్థితులు వారసులకు అనుకూలంగా లేవు. కేవలం స్టార్ల పిల్లలను మాత్రమే ఆదరించే పరిస్థితులు లేనే లేవు. ప్రతిభ ఉంటే ఇన్ సైడర్ ఔట్ సైడర్ అనే తేడా ఏం లేదు. ఫుల్ మీల్స్ పక్కాగా అందించే ఏ ఆర్టిస్టుకైనా ఇప్పుడు పెద్ద తెర- చిన్న తెర అవకాశాలకు కొదవేమీ లేదు. చాలామంది ఔట్ సైడర్స్ ఇప్పుడు ఇండస్ట్రీని ఏల్తున్నారు. అయినా నటవారసులు వస్తున్నారు! అంటే అంతో ఇంతో క్రేజ్ ఉంటుంది. కానీ ఇటీవల నటవారసులు ఎవరూ ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేక చతికిలబడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇంతకుముందు నాదనియాన్ చిత్రంతో బాలీవుడ్ కి పరిచయం అయిన బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ నటవారసుడు ఇబ్రహీం అలీఖాన్ తన తొలి చిత్రంతో ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాడు. అతడి లుక్స్ బావున్నా నటన, అభినయం, డైలాగ్ డెలివరీపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అతడు కనీస మాత్రంగా కూడా నటించలేకపోయాడని, తండ్రితో పోలిస్తే పూర్ క్వాలిటీస్ తో నిరాశపరిచాడని విమర్శించారు. అయినా ఇబ్రహీంకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. మొదటి ప్రయత్నం ఫ్లాపైనా వరుసగా రెండు మూడు చిత్రాల్లో నటించేస్తున్నాడు. ఇప్పుడు అతడు మేటి కథానాయిక రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీతో కలిసి ఓ రొమాంటిక్ చిత్రంలో నటించనున్నాడు. రాషా ఇప్పటికే అజయ్ దేవగన్ మేనల్లుడు అమన్ దేవగన్ డెబ్యూ ఇచ్చిన ఆజాద్ చిత్రంలో కథానాయికగా నటించింది. యంగ్ బ్యూటీ నటన, డ్యాన్సులకు యూత్ ఫిదా అయిపోయారు. రాషా అందచందాలు ఇండస్ట్రీలో షివరింగ్ పుట్టిస్తున్నాయి. ఆజాద్ ఫ్లాపైనా రాషాకు మాత్రం గుర్తింపు దక్కింది. ఇక అజయ్ దేవగన్ మేనల్లుడికి కూడా అంతగా గుర్తింపు దక్కలేదు. అందుకే ఇప్పుడు ఫ్లాప్ స్టార్ కిడ్ ఇబ్రహీం సరసన రాషా తడాని నటిస్తోంది అనగానే సర్వత్రా వ్యతిరేకత నెలకొంది. అయితే రాషా కారణంగా ఇబ్రహీంకి హిట్టొస్తుందని కొందరు జోశ్యం చెబుతున్నారు. సాధ్యమైనంత తొందర్లోనే రాషా తడానీ టాలీవుడ్ లో కూడా అడుగుపెడుతుందని అంతా భావిస్తున్నారు. రొమాంటిక్ కామెడీతో తెరకు పరిచయమైన ఇబ్రహీం సర్జమీన్, డిలర్ లాంటి చిత్రాలలో సీరియస్ పాత్రలలో కనిపిస్తాడు. తదుపరి రాషా తడానీతో కలిసి పూర్తి రొమాంటిక్ డ్రామాలో కనిపిస్తాడని సమాచారం. ప్రస్తుతం ఇబ్రహీం- రాషా తడానీ తమ చిత్రం కోసం వర్క్‌షాప్‌లకు అటెండవుతున్నారు. నటవారసులు ఈసారైనా గట్టెక్కుతారా లేదా? అన్నది వేచి చూడాలి.




# సన్నీలియోన్ మెరుపులు ఉరుములు



మరోవైపు సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్ లో ఉంది. శృంగార తార సన్నీలియోన్ కొంత కాలంగా నటనా కెరీర్ పరంగా స్తబ్ధుగా ఉన్న సంగతి తెలిసిందే. సరోగసీలో మామ్ అయిన సన్నీలియోన్, తన కిడ్స్ పెంపకం బాధ్యతను నిర్వహిస్తూనే, పలువురు పిల్లలను దత్తత తీసుకుని వారి ఆలనా పాలనా చూస్తోంది. సన్నీ - ది బెస్ట్ మామ్! అన్న మంచి పేరు తెచ్చుకుంటోంది. యుక్తవయసులో తన జీవనశైలికి భిన్నమైన లైఫ్ స్టైల్ తన పిల్లలకు ఇవ్వాలని తపిస్తోంది ఈ బాధ్యతాయుతమైన మమ్. మరోవైపు సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా సన్నీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఇది వెండి తళుకుల గౌన్. సిల్వర్ లైనింగ్ ట్రెంచ్ కోట్ తో ఒక మైమరపు. మెరుపులు మిరుమిట్ల బ్లౌజ్ దానికి సరిపోయే స్కర్ట్ ధరించిన సన్నీలియోన్ ఎంతో అందంగా కనిపిస్తోంది. తన అందాలను ఎలివేట్ చేస్తున్న ఈ బ్లౌజ్ కి తగ్గట్టే, కాంబినేషన్ లాంగ్ సిల్వర్ కోట్ ని ఎంపిక చేసుకుని మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం సన్నీ స్పెషల్ లుక్ కి సంబంధించిన ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. -సన్నీ కిల్లింగ్ ఎగైన్- అంటూ అభిమానులు ఈ ఫోటోలను వైరల్ గా షేర్ చేస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే, సన్నీలియోన్ ప్రస్తుతం ఓ సౌత్ సినిమాలో నటిస్తోంది. తమిళం - తెలుగులో తెరకెక్కుతున్న ఈ చిత్రం పోస్ట్-ప్రొడక్షన్ దశకు చేరుకుంది. టైటిల్ లాంచ్ సహా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది. మరోవైపు సన్నీ లియోన్ హాలీవుడ్‌లో అరంగేట్రం చేయనుందని సమాచారం. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రంలో సన్నీ ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక సైనికురాలిగా కనిపిస్తుంది. ఇప్పటికే సెట్స్ నుంచి కొన్ని ఫోటోలు లీకయ్యాయి. సైనిక దుస్తులు ధరించి, ఆయుధం పట్టుకుని వార్ జోన్‌లో తీవ్ర పరిస్థితుల్లో సన్నీ కనిపిస్తోంది. సన్నీ చివరిసారిగా ఎంటీవీ స్ప్లిట్స్‌విల్లా ఎక్స్5 హోస్ట్‌గాను కనిపించింది. తదుపరి నెట్‌ఫ్లిక్స్ ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతోందని, పలు దక్షిణాది చిత్రాల్లో నటించనుందని కూడా తెలుస్తోంది.

# 'తమ్ముడు' రిలీజ్ ట్రైలర్.. ఎలా ఉందంటే?





టాలీవుడ్ యంగ్ హీరో నితిన్.. ఇప్పుడు తమ్ముడు మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్ అయిన నితిన్.. ఇప్పుడు ఆయన బ్లాక్ బస్టర్ హిట్ మూవీ టైటిల్ తోనే సందడి చేయనున్నారు. అక్క-తమ్ముడు సెంటిమెంట్ స్టోరీతో థియేటర్స్ లోకి రానున్నారు. వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న తమ్ముడు సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. నితిన్ సరసన కాంతార ఫేమ్ సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సీనియర్ నటి లయ కీలక పాత్ర పోషిస్తున్నారు. సౌరభ్ సచ్ దేవా, స్వాసిక, హరితేజ, చమ్మక్ చంద్ర తదితరులు ఇతర పాత్రల్లో యాక్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న తమ్ముడు మేకర్స్.. జూలై 4న సినిమాను వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. అందుకు గాను ఇప్పుడు ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నారు. అందులో భాగంగా ఇప్పుడు మరో ట్రైలర్ ను తీసుకొచ్చారు. రిలీజ్ ట్రైలర్ పేరుతో గ్లింప్స్ ను విడుదల చేశారు. "మా అమ్మ చనిపోయింది.. అమ్మ అయినా నాన్న అయినా అన్నీ అక్కే.." అంటూ నితిన్ చెబుతున్న బ్యాక్ గ్రౌండ్ డైలాగ్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. చిన్నప్పుడు నితిన్ ను ఆడిస్తున్నట్లు లయ కనిపించారు. ఆ తర్వాత తమ్ముడు అనిపించుకోలేవ్ అంటూ దూరంగా వెళ్తున్నట్లు చూపించారు. అనంతరం మొత్తం చిన్న చిన్న సీన్స్ ను చూపించిన మేకర్స్.. స్టోరీని రివీల్ చేశారు. అదే సమయంలో నితిన్.. తన అక్కకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని ప్రామిస్ చేస్తారు. అక్కడి నుంచి ట్రైలర్ యాక్షన్ మోడ్ లోకి వెళ్ళిపోయింది. వేరే లెవెల్ లో యాక్షన్ సీన్స్ లో నితిన్ నటించినట్లు ఉన్నారు. ఆ తర్వాత ఓ ప్రాంతాన్ని మంటబెట్టినట్లు చూపించారు మేకర్స్. చివర్లో నితిన్.. వాడు ఒప్పుకున్నా తాను ఒప్పుకోను అంటూ చెప్పిన డైలాగ్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. మొత్తానికి రిలీజ్ ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందరినీ ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలు పెంచుతోంది. మెయిన్ గా ట్రైలర్ ప్రామిసింగ్ గా ఉందనే చెప్పాలి. నితిన్ మరోసారి సెటిల్డ్ గా నటించారు. యాక్షన్ సీన్స్ లో అదరగొట్టారు. లయ గట్టి రీఎంట్రీ ఇస్తున్నట్లు ఉన్నారు. దిల్ రాజు ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. వేణు శ్రీరామ్ మార్క్ కనిపించింది. అజనీష్ లోక్ నాథ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ పెర్ఫెక్ట్ గా సెట్ అయింది. మరి సినిమా ఎలాంటి హిట్ అందుకుంటుందో వేచి చూడాలి.

# రాబోయే సినిమాలైనా కిక్కిచ్చేనా..?




ఈ స్థితిలో నేటి నుండి మొదలుకానున్న సెకండాఫ్‌పై ఎగ్జిబిటర్లు, ట్రేడ్ వర్గాలు భారీ ఆశలు పెట్టుకున్నారు. : తెలుగు చిత్రసీమలో ఈ ఏడాది మొదటి ఆరు నెలలు బాక్సాఫీస్ వద్ద అంతగా కలెక్షన్స్ ఏమి రాలేదు. కొన్ని మాత్రమే ఓ మోస్తరుగా మంచి కలెక్షన్స్ అందుకోగా డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబ్యూటర్స్ వివాదాలతో ఇండస్ట్రీలో ఊహించని సమస్యలు ఎదురయ్యాయి. ఇక కొన్ని అంచనాలు మించి ఆకట్టుకున్నా చాలా సినిమాలు నిరాశనే మిగిల్చాయి. పెద్ద సినిమాలెక్కడ? ఫెస్టివల్ సీజన్ అసలు ఏమీ తీసుకురాలేదన్న చర్చ నడిచింది. కానీ ఇప్పుడు టాలీవుడ్ ఫుల్ ఫోకస్ మొత్తం రెండో భాగంపైనే ఉంది. ఎందుకంటే నిజమైన బాక్సాఫీస్ గేమ్ ఇప్పుడు మొదలుకానుంది. జనవరిలో సంక్రాంతికి వస్తున్నాం డాకు మహారాజ్ సినిమాలు మంచి వసూళ్లు సాధించాయి. ఫిబ్రవరిలో మాత్రం తండేల్ ఒక్కటే నిలిచింది. మార్చిలో కోర్ట్ మరియు మ్యాడ్ స్క్వేర్ ఆకట్టుకున్నా.. మిగతా సినిమాలన్నీ ఆవిరయ్యాయి. ఏప్రిల్‌లో హిట్ ఏదీ లేదు. మే నెలలో హిట్ 3: ది థర్డ్ కేస్, సింగిల్ సినిమాలు ఓ మోస్తరుగా నిలిచాయి. జూన్‌లో మాత్రం కుబేర కన్నప్ప సినిమాలు ఓ రేంజ్‌లో కలెక్షన్ల దూకుడు చూపించాయి. అయితే ఫస్ట్ హాఫ్‌లో పెద్ద సినిమాలు తక్కువగా ఉండడం గమనార్హం. ప్రేక్షకులు ఎదురుచూస్తున్న భారీ సినిమాలు ఒక్కటి కూడా గత ఆరు నెలల్లో రాలేదు. ఈ స్థితిలో నేటి నుండి మొదలుకానున్న సెకండాఫ్‌పై ఎగ్జిబిటర్లు, ట్రేడ్ వర్గాలు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే భారీ స్టార్లతో రూపొందుతున్న పలు పాన్ ఇండియా చిత్రాలు జూలై నుంచి విడుదలకు సిద్ధమవుతున్నాయి. హరి హర వీర మల్లు సినిమాను జూలై 24న రిలీజ్ చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. అదే సమయంలో విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ మూవీ జూలైలో విడుదల చేయాలన్న ఉద్దేశంతో ఉండగా.. ఇప్పుడు అది ఆగస్టుకు మళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా, నితిన్ - వేణు శ్రీరామ్ కాంబినేషన్‌లో వస్తున్న తమ్ముడు సినిమా జూలై 4న విడుదల కానుంది. ఈ సినిమాలతో పాటు.. ఓజి, అఖండ 2, మిరాయ్, విశ్వంభర, ద రాజా సాబ్ లాంటి భారీ చిత్రాలు కూడా రెండో భాగంలో విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో కొన్ని చారిత్రక అంశాలతో, మరికొన్ని పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్లుగా ఉండడం విశేషం. ప్రేక్షకులు ఇప్పటికే ఈ సినిమాలపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. పోస్టర్లు, టీజర్లు కూడా హైప్‌ను పెంచుతున్నాయి. ఇక మొత్తంగా చూస్తే.. టాలీవుడ్‌కు 2025లో నిజమైన పరీక్ష ఇప్పుడు మొదలవుతోంది. మొదటి ఆరు నెలలు నిదానంగా సాగినా.. రెండో భాగం దూసుకెళ్తుందని ఆశిస్తున్నారు. వాస్తవానికి ఇండస్ట్రీ ఉత్సాహంగా ఉండాలంటే.. ఒక్కటి కాదు, వరుస విజయాలు అవసరం. అందుకు అవసరమైన కంటెంట్ ఈ రెండో భాగంలో కనిపిస్తోంది. మరి ఈసారి టాలీవుడ్ ఎలాంటి విజయాలను అందుకుంటుందో చూడాలి.

# పొట్టి గౌనులో స్టార్ కిడ్








ఇప్పటికే ఈ ఏడాదిలో స్కై ఫోర్స్ సినిమాలో నటించింది. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఎంతో మంది స్టార్ కిడ్స్‌లో సారా అలీ ఖాన్ ఒకరు. ఈమె సినిమాలపై ఆసక్తితో 2018లో కేదార్‌నాథ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాకుండా ఆ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని కట్టబెట్టింది. దాంతో సారా అలీ ఖాన్ కి బాలీవుడ్‌లో వరుస ఆఫర్లు వచ్చాయి. గత ఏడాది ఈమె నటించిన రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిల్లో మర్డర్ ముబారక్ లో సారా నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఏ వాటన్ మేరే వాటన్ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఈ ఏడాదిలోనూ సారా అలీ ఖాన్ బిజీ బిజీగా ఉంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఎక్కువ సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ ఏడాదిలో స్కై ఫోర్స్ సినిమాలో నటించింది. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా కూడా నటిగా ఆమెకు పాజిటివ్ రెస్పాన్స్‌ను తెచ్చి పెట్టింది. ఆకట్టుకునే అందంతో పాటు నటిగా మంచి ప్రతిభ కనబర్చడంతో పాటు, స్టార్ కిడ్ కావడం వల్ల వరుస ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. తండ్రి సైఫ్ అలీ ఖాన్ వారసత్వంను పునికి పుచ్చుకున్న సారా అలీ ఖాన్ తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను ఇండస్ట్రీలో సొంతం చేసుకుంది. ఎంట్రీకి వారసత్వం ఉపయోగపడ్డా, కెరీర్‌లో ముందుకు సాగడానికి మాత్రం సారా చాలా కష్టపడుతుంది. ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకోవడం కోసం తన బరువును చాలా తగ్గించుకుంది. సోషల్ మీడియాలో సారా అలీ ఖాన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 45 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న సారా అలీ ఖాన్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పొట్టి గౌనులో ఆకట్టుకుంది. ఈ రేంజ్‌లో అందాల ఆరబోత కేవలం సారా అలీ ఖాన్‌కే సాధ్యం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందంగా కనిపించే సారా అలీ ఖాన్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. స్కిన్ టోన్ ఔట్ ఫిట్‌లో సాధారణంగా ముద్దుగుమ్మలు ఎబ్బెట్టుగా ఉంటారు. కానీ ఈ ఫోటోల్లో మాత్రం ఆమె చాలా అందంగా కనిపిస్తుంది. అంతే కాకుండా అంతకు మించి అన్నట్లుగా ముద్దుగుమ్మ ఆకట్టుకుంటూ ఉంది. కొలంబియా యూనివర్శిటీ నుంచి పట్టా పొందిన సారా అలీ ఖాన్ 2018లో యాక్టింగ్ కెరీర్‌ను మొదలు పెట్టింది. తండ్రి ఇండస్ట్రీలో ఉండటంతో పాటు ఆమె తల్లి అమృతా సింగ్ సైతం ఇండస్ట్రీకి సంబంధం ఉన్న వ్యక్తి కావడంతో ఎంట్రీ ఈజీగానే లభించింది. సింబా సినిమాలో ఈమె చేసిన కమర్షియల్ పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. సూపర్ హిట్ సినిమాలతో పాటు అట్టర్ ఫ్లాప్ సినిమాలు కూడా ఈమె ఖాతాలో ఉన్నాయి. వాటన్నింటిని బ్యాలన్స్ చేస్తూ ఈ అమ్మడు కెరీర్‌లో ముందుకు సాగుతుంది. ఆకట్టుకునే అందంతో పాటు నటన ప్రతిభ ఉన్న సారా అలీఖాన్ బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో చోటు సంపాదించింది. సౌత్‌లోనూ ఈమె నటించాలని చాలా మంది కోరుకుంటున్నారు. అది ఎప్పుడు సాధ్యం అవుతుందో చూడాలి.

# ఢిల్లీకి తంగంతో వెళ్లనున్న 'పెద్ది'




రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌తో సాగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్‌కి కదా సినిమాను విడుదల చేసేది అని తాపీగా బుచ్చిబాబు షూటింగ్ చేయడం లేదు. చాలా స్పీడ్‌గా సినిమాను పూర్తి చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్‌ను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి అయింది. మరో వైపు భారీ యాక్షన్ ఎపిసోడ్స్, పాటల చిత్రీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగితే అక్టోబర్ లేదా నవంబర్ వరకు సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నాడట. త్వరలో మరో షెడ్యూల్‌కి బుచ్చిబాబు ప్లాన్ చేశాడని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. 'పెద్ది' సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్‌ను జులై 12 నుంచి ఢిల్లీలో ప్లాన్ చేస్తున్నారు. అందుకోసం చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే అక్కడికి వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అక్కడ దాదాపు వారం నుంచి పది రోజుల పాటు షూటింగ్ ఉండనుందట. రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లపై రొమాంటిక్ సీన్స్ షూటింగ్ జరపనున్నారని తెలుస్తోంది. అతి త్వరలోనే పెద్ది సినిమా నుంచి కీలక అప్‌డేట్ రాబోతుంది. అందులో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లు ఉంటారనే వార్తలు కూడా వస్తున్నాయి. మొత్తానికి ఢిల్లీ షెడ్యూల్‌లో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌ల కాంబో రొమాంటిక్ సీన్‌లు షూట్ చేసిన తర్వాత ఒక పాట చిత్రీకరణ కూడా ఉండబోతుందట. ఎన్టీఆర్‌తో కలిసి దేవర సినిమాలో నటించిన జాన్వీ కపూర్ ఆ వెంటనే రామ్ చరణ్ పెద్ది సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. దేవర సినిమాలో తంగం పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌కి పరిచయం అయింది. ఆ సినిమాలో నటనకు పెద్దగా స్కోప్ దక్కలేదు. కేవలం గ్లామర్ షో కి మాత్రమే జాన్వీ కపూర్ పరిమితం అయింది. కానీ పెద్ది సినిమాలో అలా ఉండదని తెలుస్తోంది. కచ్చితంగా దర్శకుడు బుచ్చిబాబు ఈ సినిమాలో జాన్వీ కపూర్ పాత్రకు సరైన వెయిట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. తన గత చిత్రం ఉప్పెనలో హీరోయిన్ పాత్రకు ఉన్న ప్రాముఖ్యత ఏంటో తెలిసిందే. అందుకే ఈ సినిమాలోనూ హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. మెగా కాంపౌండ్ నుండి అందుతున్న సమాచారం ప్రకారం పెద్ది సినిమా షూటింగ్ ఢిల్లీ షెడ్యూల్ తర్వాత మరో రెండు షెడ్యూల్స్‌లో పూర్తి చేయనున్నట్లు సమాచారం అందుతోంది. సినిమాలో రామ్ చరణ్ క్రీడాకారుడిగా కనిపించ బోతున్నాడు. సాధారణంగా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ మూవీ అంటే ఒకే గేమ్ ఉంటుంది. కానీ ఈ సినిమాలో చాలాగేమ్స్‌ను ప్రేక్షకులు చూడబోతు న్నారు. భారీ పాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆయన క్యాన్సర్‌ను జయించి ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొన్నాడు. మరోషెడ్యూల్‌లోనూఆయన నటించే అవకాశాలు ఉన్నాయి.ఏఆర్ రెహమాన్ అందిస్తున్న సంగీతం ఈ సినిమాకు ప్రధానఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి.

# మెగా 'విశ్వంభర' లో నాగిని ఏం చేయబోతుంది?



కీరవాణి సంగీతాన్ని అందిస్తున్న విశ్వంభర నుంచి మెల్ల మెల్లగా పాటలను విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' సినిమా ముందుగా అనుకున్న ప్రకారం 2025 సంక్రాంతికి రావాల్సింది. ఆ సంక్రాంతి పోయి ఆరు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు విశ్వంభర వచ్చేది ఎప్పుడు అనే క్లారిటీ లేదు. ఒకానొక సమయంలో విశ్వంభర సినిమా గురించి మాట్లాడుకోవడం కూడా మానేశారు. సినిమా ఔట్ పుట్ విషయంలో అసంతృప్తిగా ఉన్న కారణంగా వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో ఎక్కువ సమయం తీసుకోవాలని నిర్ణయించారు. అందుకే నెలల తరబడి విశ్వంభర వాయిదా వేస్తూ వస్తున్నారు. సినిమాకు సంబంధించిన ఫైనల్ షెడ్యూల్ సైతం పూర్తి చేయాల్సి ఉందట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం షూటింగ్ చివరి షెడ్యూల్‌కి ఏర్పాట్లు చేస్తున్నారు. వీఎఫ్ఎక్స్ వర్క్ ఒక వైపు జరుగుతూ ఉంటే మరో వైపు షూటింగ్ ఫినిష్ చేయాలని భావిస్తున్నారు. ప్రధానంగా ఈ సినిమాలోని ఐటెం సాంగ్‌ను ఈ చివరి షెడ్యూల్‌లో షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలాను ఈ సినిమాలోని ఐటెం సాంగ్‌కి ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయంటూ ప్రచారం జరిగింది. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఊర్వశి రౌతేలా కాకుండా బాలీవుడ్ మరో బ్యూటీ మౌని రాయ్‌ను ఈ సినిమాలోని ఐటెం సాంగ్‌కి తీసుకోవాలని నిర్ణయించారని తెలుస్తోంది. మౌని రాయ్ టాలీవుడ్‌లో ఈ ఐటెం సాంగ్‌తో ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇప్పటి వరకు ఆమె తెలుగులో నటించకున్నా బుల్లి తెర ప్రేక్షకులకు సుపరిచితురాలు. హిందీలో సూపర్ హిట్ అయిన పలు సీరియల్స్‌లో మౌని రాయ్ నటించింది. ప్రధానంగా నాగినిగా మౌని రాయ్ ఉత్తర భారతంతో పాటు దక్షిణ భారతంలోనూ ఫేమస్ అయింది. ఆ మధ్య బ్రహ్మాస్త్ర సినిమాలో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించడంతో దేశ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది. ఇలా మౌని రాయ్ సినిమాలు, సీరియల్స్‌తో పాపులారిటీ సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీ కచ్చితంగా విశ్వంభర సినిమాకు హెల్ప్ అవుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ మధ్య కాలంలో విశ్వంభర ఐటెం సాంగ్ గురించి ప్రముఖంగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఒక ప్రత్యేక ట్యూన్‌ను రెడీ చేయించారని, ఇతర పాటలతో పోల్చితే ఈ ఐటెం సాంగ్ చాలా స్పెషల్‌గా ఉంటుందని అంటున్నారు. కీరవాణి సంగీతాన్ని అందిస్తున్న విశ్వంభర నుంచి మెల్ల మెల్లగా పాటలను విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష హీరోయిన్‌గా నటించగా, హీరో సిస్టర్స్ పాత్రలో ఐదు.. ఆరు మంది హీరోయిన్స్ నటించారని తెలుస్తోంది. సినిమాలో భారీ తారాగణం ఉండబోతుంది. అంతే కాకుండా ఈ సినిమా భారీ సోషియో ఫాంటసీ సినిమాగా ప్రచారం చేస్తున్నారు.



చిరంజీవి చాలా ఏళ్ల తర్వాత చేసిన సోషియో ఫాంటసీ సినిమా కావడంతో అభిమానుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. విశ్వంభర కొత్త విడుదల తేదీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2026 సంక్రాంతికి చిరు-అనిల్ రావిపూడి సినిమా విడుదల కాబోతుంది. కనుక ఈ లోపు విశ్వంభర విడుదల చేయాలి, అది సాధ్యం కాకుంటే 2026 సమ్మర్ వరకు విశ్వంభర వెయిట్ చేయాల్సిందే.